Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# 9న ఇందిరమ్మ రాజ్యం



- దొరల రాజ్యాన్ని భూస్థాపితం చేస్తా
- నల్లమల, పాలమూరు బిడ్డగా శపథం చేస్తున్నా
- ఇందిరమ్మ రాజ్యంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు
- ఓఆర్ఆర్, రోడ్లు, రైల్వేమార్గాలు కూడా..
- హైదరాబాద్ నుంచే ఏటా 70 వేల కోట్ల రాబడి
- కేసీఆర్ చదువుకున్న బడి, కాలేజీ కూడా ఇందిరమ్మ రాజ్యంలో కట్టినవే
- దొరల పాలనలో బార్లు తప్ప మరేమీ లేవు
- పాలమూరు బిడ్డకు రాష్ట్రానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చింది
- 70 ఏళ్ల తర్వాత వచ్చిన ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి
- వనపర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట ప్రచార సభల్లో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

**యదార్థవాది, మహబూబ్‌నగర్, 21 నవంబరు :** 'నల్లమల బిడ్డగా శపథం చేస్తున్నా. డిసెంబరు 9న తెలంగాణలో దొరల రాజ్యాన్ని భూస్థాపితం చేసి, ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తా'నని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏమొచ్చిందని మాట్లాడుతున్న సన్నాసికి తాను ఒక్కటే చెబుతున్నానని, ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రియదర్శిని జూరాల, నాగార్జునసాగర్, దేవాదుల, పోచంపల్లి, శ్రీశైలం, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా తదితర నీటి ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందన్నారు. యాభై అరవై ఏళ్లయినా అవి నిక్షేపంగా ఉంటే, బీఆర్ఎస్ పాలనలో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కుంగిపోయిందని ఎద్దేవా చేశారు. మంగళవారం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వనపర్తి, బిజినేపల్లి, అచ్చంపేటలలో కాంగ్రెస్ అభ్యర్థులు తూడి మేఘారెడ్డి, డాక్టర్ కూచకుళ్ల రాజేషరెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తరఫున నిర్వహించిన సభల్లో రేవంత్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ సొంతూరు చింతమడకలో బడి కట్టింది కాంగ్రెస్సేనని, ఆయన చదువుకున్న సిద్దిపేట డిగ్రీ కాలేజీ ఇందిరమ్మ రాజ్యంలోనే వచ్చిందని చెప్పారు. దొరల

మిగతా 3లో

# కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు

**మధిర నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్**




**యదార్థవాది, మధిర, 21 నవంబరు :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు.. ఆ పార్టీకి 20 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మధిర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌కు మద్దతుగా ప్రసంగించారు.ఇవాళ కాంగ్రెసోళ్లు కొత్త డ్రామా మొదలు పెట్టిండ్రు. కాంగ్రెస్‌లో ఇవాళ దజన్ మంది ముఖ్యమంత్రులు ఉన్నారు. వాడు గెలిచేది లేదు సచ్చేది లేదు. గ్యారెంటీగా చెబుతున్నా.. మళ్ల గదే 20 సీట్లు. 20 లోపే ఇంకా. ఇవాళ మధిర పర్యటనతో 70 నియోజకవర్గంలో మాట్లాడుతున్నా. నేను ఇంకా 30 నియోజకవర్గాలు వెళ్లాల్సి ఉంది. అయింతా 30 పోతే ఇంకా ఊడ్సుకపోతది కాంగ్రెస్. నేను ఎట్లెట్ల పోతనో.. అట్ల ఊడ్సుకోని పోతున్నది కాంగ్రెస్. ఏం లేదు అంత వట్టిదే డంబాచారం. చాలా బ్రహ్మాండంగా పాత మెజార్టీ కంటే రెండు సీట్లు పెంచుకొని

మిగతా 3లో

## సోనియా, రాహుల్‌పై ఈడీ గురి

# 751 కోట్ల ఆస్తులు అటాచ్

- నేషనల్ హెరాల్డ్ కేసులో కొరడా.. పలు నగరాల్లోని స్థిరాస్తులు స్వాధీనం
- దాతలను, వాటాదారులను కాంగ్రెస్
- ఆఫీస్ బేరర్లు మోసగించారని ఈడీ ఆరోపణ
- ఈ కేసులో ఎవరూ ఫిర్యాదు చేయలేదు
- ఎన్నికల నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించటానికే ఈ చర్యలు: అభిషేక్ సింఘ్వీ



**యదార్థవాది, న్యూఢిల్లీ, 21 నవంబరు :** కాంగ్రెస్ పార్టీకి చెందిన నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఆ పత్రిక యాజమాన్యసంస్థ యంగ్ ఇండియన్ కంపెనీకి చెందిన రూ.751.9 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు ఈడీ వెల్లడించింది. మనీలాండరింగ్

మిగతా 4లో

# మోడీ చెడు శకునం

**యదార్థవాది, న్యూఢిల్లీ, 21 నవంబరు :** ప్రధాని నరేం ద్రమోడీపై కాంగ్రెస్ అధినేత రా హుల్ గాంధీ విమర్శలు గుప్పిం చారు. ఆదివారం జరిగిన ఆస్ట్రే లియా-ఇండియా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచును ప్రస్తావిస్తూ.. తీవ్ర విమర్శలు చేశారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ తరుపున ప్రచారం చేసిన రాహుల్ గాంధీ, పీఎం మోడీని టార్గెట్ చేశారు. భారత్ గెలవకపోవడానికి ప్రధాని మోడీనే కారణమని దు య్యబట్టారు. జలోర్‌లో మంగళ వారం జరిగిన ర్యాలీలో మాట్లాడిన రాహుల్



మిగతా 5లో

# 80+ ఇంటి వద్దే ఓటు

**హైదరాబాద్ వనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీలో ఇంటి నుంచే ఓటు వేస్తున్న 90 ఏళ్ల రాటకొండ తులశమ్మ**



**యదార్థవాది, పెద్దపల్లి, 21 నవంబరు :** ఈ ఫొటోలో కింద కూర్చున్నది పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్! సిబ్బంది కుర్చీలో

మిగతా 3లో

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ..

**తెలంగాణలో మూడు రోజులు వర్షాలు..**



**యదార్థవాది, హైదరాబాద్, 21 నవంబరు :** తెలంగాణలో వర్షాలపై వాతావరణశాఖ కీలక ప్రకటన చేసింది. వచ్చే మూడు

మిగతా 5లో

# తెలంగాణని కేసీఆర్ అప్పుల పాలు చేశారు

- కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం
- నీళ్లు, నిధులు, నియామకాల.. తెలంగాణ ఆకాంక్ష నెరవేరలేదు
- మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు
- అక్షరాస్యతలో నేషనల్ యావరేజ్ కంటే తెలంగాణ వెనుకబడింది
- కేసీఆర్ ఎన్నికల హామీ 3,116/- నిరుద్యోగ భృతి ఎక్కడ?
- కేసీఆర్ హయాంలో 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు
- కేంద్ర ప్రభుత్వం పాలసీ వల్ల మంచి కంపెనీలు హైదరాబాద్‌కి వస్తున్నాయి
- పెట్రోల్ మీద వ్యాట్ వేసింది కేసీఆర్ ప్రభుత్వమే.. కేంద్ర కాదు
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



**యదార్థవాది, హైదరాబాద్, 21 నవంబరు :** తెలంగాణని సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ఆమె ఆందోళ వ్యక్తం చేశారు. మంగళవారం నాడు జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతా రామన్ మాట్లాడుతూ

మిగతా 7లో

# బీజేపీని గెలిపిస్తే?

- ఏటా 4 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం
- వరి కనీస మద్దతు ధర రూ.3100 ఇస్తాం
- మానకొండూరులో ఎవరెన్ని నిధులిచ్చారో చర్చకు సిద్ధమా ?
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



**యదార్థవాది, మానకొండూరు, 21 నవంబరు :** రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఏటా 4 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా సరఫరా చేస్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. దేశానికి అన్నంపెట్టే రైతన్నకు కనీస మద్దతు ధరను ఏకంగా రూ.3100లు చెల్లిస్తామని ప్రకటించారు. మానకొండూరు బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ తో కలిసి బెజ్జంకిలో నిర్వహించిన రోడ్ షోకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేసీఆర్‌కు ఓట్లేసి

మిగతా 6లో



**యదార్థవాది, మల్కాజ్ గిరి, 21 నవంబర్ :** గౌతమ్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ప్రచార జోరు ఊపందుకుంది. స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కు ఆకర్షితులై బ్రహ్మరథం పడుతున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి మరియు మరి రాజశేఖర్ రెడ్డి కి మద్దతుగా మంగళ హారతులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి సర్కిల్ ఎన్నికల ఇన్చార్జ్ జితేందర్ రెడ్డి నేతృత్వంలో హిల్ టాప్ కాలనీ ఇందిరా నెహ్రూ నగర్ జ్యోతి నగర్ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజ్గిరి బి ఆర్ ఎస్ అభ్యర్థి మరి రాజశేఖర్ రెడ్డి కి మరి రాజశేఖర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, సిద్ధి రాములు, బైరు అనిల్, కాటం రాజు, నరహరి, రామచర్ల నర్సింగ్, బాచు, నగేష్ గౌడ్, శ్రీనివాస్, అనిత, ప్రదీప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్ గెలుపు ఎవరు ఆపలేరు

### సేవాలాల్ సేన మండలాధ్యక్షుడు భూక్య బాలు నాయక్



**యదార్థవాది, డోర్నకల్ నవంబర్ 21 :** నియోజకవర్గ ప్రజలే రెడ్యా నాయక్ ప్రపంచమని సేవాలాల్ సేన అధ్యక్షుడు భూక్య బాలు నాయక్ అన్నారు.మండల పరిధి చాప్లా తండా గ్రామం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు రైతన్నకు సాగునీరు లేక పంటలు ఎండిపోయేవి.నేడు మండలంలో మండుటెండల్లో సైతం చెరువులు,కుంటలు మత్తల్లు తొక్కుతున్నాయన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా,మంత్రిగా ప్రజలకు సేవలు అందించిన రెడ్యా నాయక్ ప్రజల మధ్య సామాన్య జీవితం జీవించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రజల కోసమే ఆయన జీవితాన్ని దారపోస్తున్నారని కొనియాడారు.ఈసారి ఎమ్మెల్యేగా రెడ్యానాయక్ ను గెలిపించి తీరుతామని అన్నారు. మరోసారి మంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.సద్గురు సేవాలాల్ దీవెనలు గిరిజనుల అండతో మంచి మెజార్టీతో గెలుస్తాడని చివరిసారి ఏడోసారి గెలిస్తే రాష్ట్రంలో ఉన్నంతమైన పదవి పొంది పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాడని ఈ ఒక్కసారి గెలిపించాలని భూక్య బాలు నాయక్ ప్రజలను కోరారు. ఆయన వెంట భీమ్ జి, సక్రు తదితరులున్నారు.

## కత్తిపోటుగాళ్లను ఓటుతో పొడవండి

- కాంగ్రెస్ వస్తే చీకటిరోజులే..
- పట్వారీ వ్యవస్థను తెద్దామంటున్నారు
- రాహుల్, రేవంత్‌కు ఎద్దు, ఎవుసం తెలియదు
- కరెంటుపై సిగ్గు లేకుండా మాటలు: కేటీఆర్



**యదార్థవాది, సిరిసిల్ల, 21 నవంబర్ :** "రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ చీకటి రోజులు వస్తాయి. ప్రజల బతుకులు ఆగమైపోతాయి. రైతు బంధు దుబారా ఖర్చు.. బేఖారుగా కేసీఆర్ డబ్బులు తగుల బెడుతున్నాడు.. ధరణి తెచ్చి తప్పు చేశాడు.. అంటూ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. పట్వారీ వ్యవస్థ మళ్లీ తెద్దామని అంటున్నారు. మళ్లీ ఆ కష్టాలు కావాలా? ఎద్దు, ఎవుసం తెలియని సన్నాసులు రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ. కాంగ్రెస్ హయాంలో కరెంటు పరిస్థితి ఎలా ఉండేదో మనందరికీ తెలుసు. తెలంగాణ ఎవరి చేతిలో ఉంటే సురక్షితంగా ఉంటుందో ఆలోచించి ప్రజలు ఓటు వేయాలి" అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కోరారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజక వర్గం దౌల్తాబాద్‌లో, హైదరాబాద్‌లోని కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారం చేశారు.

పలుచోట్ల రోడ్‌షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సిగ్గూశరం లేకుండా కాంగ్రెస్ నేతలు కరెంట్ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. 24 గంటల కరెంట్ ఎక్కడా సరఫరా కావడం లేదంటున్నారని, రేవంత్‌రెడ్డికి అనుమానం ఉంటే రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా వచ్చి కరెంట్ వైర్లు పట్టుకుంటే సరఫరా ఎలా ఉందో తెలుస్తుందన్నారు. ఏ సమయంలోనైనా కాంగ్రెసోళ్లు కరెంటు తీగలను పట్టుకుంటే, దేశానికి వాళ్ల పీడ పోతుందని వ్యాఖ్యానించారు. పదేళ్లకింద కరెంట్, సాగు, తాగునీటి కోసం ఎంతగానో గోసపడేవాళ్లమని, ఇప్పుడు ఆ సమస్యలు ఉన్నాయా? అని ప్రశ్నించారు.

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ సారి దుబ్బాక కోరుతున్నాం.. రఘునందన్ ఇంటికే అంటూ వ్యాఖ్యలు చేశారు. రఘునందన్ రావు అనేక లుచ్చా మాటలు చెప్పారని.. ఇచ్చిన హామీలేవి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆరోజు చెప్పిన లుచ్చా మాటలు మళ్ళీ చెబుతున్నారని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెసోళ్లకు సిగ్గు ఉండాలన్నారు. ఎద్దు తెలువదు, ఎవుసం తెలవని సన్నాసులు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ అంటూ విరుచుకుపడ్డారు. రైతు బంధు దుబారా అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కొత్త సరుకు కాదని.. కొత్త సీసాలో పాత సరుకంటూ వ్యాఖ్యలు చేశారు. "ఇక బీజేపీ నుంచి మీ దగ్గర ఓ్రరుబోతు ఉన్నడు. మాటలు తప్ప చేతలు లేవు. కాంగ్రెస్ వస్తే మళ్ళీ చీకటి రోజులే వస్తాయి. ఎన్నికల తరువాత 18 ఏళ్లు నిండిన తరువాత ఆడబిడ్డలకు సౌభాగ్య లక్ష్మీ అందజేస్తాం. అసర పెన్షన్ రూ.5 వేలకు పెంచుతాం.. రైతుబంధు



16 వేలకు తీసుకెళ్తాం.. సిలిండర్ 400 కే ఇస్తాం. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్‌ను జనవరి నుంచి ఇస్తాం. అడడా చిన్న చిన్న పంచాయతీలు ఉంటాయి.. అన్ని పక్కన పెట్టి కారుకు ఓట్లు గుద్దాలి. ఢిల్లీ నుంచి షేర్లు, బబ్బర్ షేర్లు బయలు దేరిండ్లు. అయినా కేసీఆర్ భయపడటం లేదు.. సింహం సింగిల్‌గానే వస్తుంది.. గుంపులుగా ఎవస్తాయో మీకు తెలుసు" అంటూ మంత్రి కేటీఆర్ కామెంట్స్ చేశారు.

## కాంగ్రెస్ 6 గ్యారంటీలతో అభ్యర్థి జారే గెలుస్తారు



### బిఆర్ ఎస్ బూటకపు పథకాల్లో కమిషన్లు దండుకున్నారు..

**యదార్థవాది, అన్నపరెడ్డిపల్లి - 21, నవంబర్ :** కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ విజయాన్ని కాంక్షిస్తూ మండల కేంద్రంలో ఆ పార్టీ నేతలు మంగళవారం గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహిచారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్స వెంకట్, బానోత్ భీముడు ఓటర్ల కు వివరించారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం కొందరికి పథకాలు ఇచ్చి అందరికి ఆశ చూపి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కమిషన్లు దండుకున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు, గృహలక్ష్మి, మైనారిటీ, బిసి బంధు పథకాల్లో యూనిట్లు మంజూరు చేయకుండానే బిఆర్ ఎస్ నేతలు కమిషన్ల కింద అడ్వాసులు దండుకున్న ఆర్థిక నేరగాళ్లనీ ఆరోపించారు. అశ్వరావుపేట నియోజకవర్గంలోను ఎమ్మెల్యే మేచ్చా సహకారంతో ఈ పథకాల ద్వారా ఆ పార్టీ క్యాడర్ లో చాలా మంది లక్షలు, కోట్లు దండుకున్నట్లు మీడియాలో సైతం ఆధారాలతో వార్తలు వచ్చాయన్నారు.

కాంగ్రెస్ పథకాల్లో ఎలాంటి అవకతవకలు ఉండవన్నారు. నేరుగా 6 గ్యారంటీలు లబ్దిదారులకు లభిస్తాయన్నారు. అందుకే ఈ దోపిడీ బిఆర్ ఎస్ ను ఓడించాలని పజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ పద్మ, కల్లోజి నరసింహ, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గంతో తనకు 45 ఏళ్ళ అనుబంధం



- ప్రతి బీదవాడి కి తాను , సిపిఐ అండగా ఉంటూ వస్తుంది..
- గెలిపిస్తే మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం : సిపిఐ అభ్యర్థి కూనంనేని

**యదార్థవాది, కొత్తగూడెం టౌన్ - 21, నవంబర్ :** కొత్తగూడెం నియోజకవర్గంతో ప్రజలతో 45 ఏళ్ళగా ఆత్మీయ అనుబంధం వుంది... జీవితకాలంలో మొత్తం భాగం ఈ ప్రాంతంలోనే నిజాయితీగా గడిపాను... సిపిఐ కార్యకర్తగా, నాయకుడిగా, ఎమ్మెల్యే గా కూడా పేదలకోసం అలుపెరుగని ఉద్యమాలు, పోరాటాలు నెరిపానని సిపిఐ అభ్యర్థి, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ ఎన్నికల్లో గెలిపింకండి నియోజకవర్గం ప్రజల ఋణం తీర్చుకుంటానన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, సిపిఎం, టీజేఎస్, ప్రజాపంథా పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సుజాతనగర్ మండలంలోని అంజనాపురం, కొత్త అంజనపురం, మరికొన్ని గ్రామపంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఊహించని విధంగా మహిళలు, ముఖ్యంగా యువకులు గ్రామ ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలికారు. మహిలాలు పూల దండాలు మేడలో వేసి, తిరొక్క రంగుల పూలు చెల్లుతూ గ్రామ పొలిమేరల్లో నుంచే స్వాగతం పాలకడం విశేషం. ప్రజల్లో ఈ ఆత్మీయ బంధాలు ఒక్కరోజులో వచ్చినవి కాదని, తన రాజకీయ జీవితమంతా ఈ ప్రాంతాల చుట్టూ గడిచిందని ఈ సందర్భంగా కూనంనేని ఉద్వేగంగా అన్నారు. సుజాతనగర్ మండల ప్రజలు తనను ఎంతగానో ఆప్యాయంగా ఆదరించడం చూస్తుంటే తన జీవితం ధన్యమైందని



పిస్తుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు తాను దశబ్దాలుగా సుపరిచితుడినన్నారు. పేదల బడుగుల అభ్యున్నతి కొరకు ఎన్నో ప్రజా సమస్యలపై పోరాటాలు చేసామన్నారు. ప్రతి గ్రామంలోని ప్రతి గడప తనకు తెలుసన్నారు. యేనాడు ప్రజల సమస్యలపై లాఠీ దెబ్బలు తినని, జైల్లాకెళ్ళని వాళ్ళు ఇపుడు ఎన్నికల సమయంలో అక్రమ డబ్బుల మూటలతో వస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వారికీ అధికారం కట్టబెట్టడం అంటే మన జీవితాలు 5 ఏళ్ళు దుర్మార్గులకు అప్పగించడమే అన్నారు. వారు ఎన్నికల సమయం లోనే లొంగి వంగి దండాలు దస్కాలు పెడతారని ఎమ్మెల్యే గా గెలిచాక ప్రజలను జీతగాళ్ల లాగా చూస్తారని ప్రజలను కూనంనేని జాగృతం చేసారు. ప్రస్తుత అధికార ఎమ్మెల్యే అయితే ఎన్నికల వరకే అతని పాత్ర ఉంటుందని గెలిచాక అతని తనయుడు షాడో ఎమ్మెల్యే గా అవతరించి ఓట్లసిన ప్రజలపై నే అరాచకాలు సృష్టితాదని ఉదంతాలు గుర్తు చేసారు. తాను ఈ ప్రాంత నివాసిని, గతంలో ఎమ్మెల్యే గా చేశాను... యేనడైనా తననుంచి నష్టాలు, కష్టాలు మీకు వచ్చాయా అని ప్రజలను ఆయన బహిరంగంగా అడిగారు. అధికారం వున్నా లేకున్నా మీ కష్టసుఖాల్లో మీవాడిగా అండగా ఉంటూ వచ్చానా.. లేదా అంటూ గ్రామస్తులను అడిగారు. గతంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తులు నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కొరకు చేసింది ఏమీ లేదన్నారు.

పథకాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తోపాటు కింది నాయకులు, కార్యకర్తలు ఇష్టారాజ్యాంగ కమిషన్ దండుకున్నారని విమర్శించారు. ఈ దోపిడీని ప్రజలు గుర్తుంచుకొని వారి వలలో మళ్ళీ పడుద్దని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న సమయంలో 2009 నుండి 2014 వరకు తాము ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తీసుకువచ్చిన నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని గుర్తు చేసారు. నీతి, నిజాయితీ, నిబద్ధత తో ప్రజల పక్షాన పని చేసే పార్టీకి నాయకత్వం వహిస్తున్నందుకు తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. నవంబర్ 30న జరగబోవు ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, టిడిపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ప్రజాపంత, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



**యదార్థవాది, సికింద్రాబాద్, 21 నవంబర్:** డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు వివిధ సంఘాలు, సంస్థలు, తటస్తులు నుంచి మద్దతు లభిస్తోంది. వివిధ వర్గాలకు చెందిన వారు పద్మారావు గౌడ్ ను కలిసి ఆయనకు ఎన్నికల్లో బేషరతుగా మద్దతు తెలుపుతున్నారు.

### నాయి బ్రాహ్మణులకు ప్రోత్సాహం

ఈ క్రమంలో తెలంగాణా నాయి బ్రాహ్మణా సంఘం ప్రతినిధుల సమావేశం మంగళవారం శ్రీనివాస్ నగర్ కాలనీ లోని సంఘం కార్యాలయంలో జరిగింది. సంఘం అధ్యక్షుడు జె.రాంబాబు నాయి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్ నాయి. కోశాధికారి శంకర్ నాయి. గౌరవాధ్యక్షుడు మనోహర్ నాయి, నేతలు హరినాద్. కే.వెంకటేష్ మహిళా నాయకురాలు సుమతి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ను సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. గత పదేళ్లుగా సికింద్రాబాద్ లో నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి పద్మారావు గౌడ్ కృషి చేశారని పేర్కొంటూ, ప్రస్తుత ఎన్నికల్లో పూర్తి మద్దతు నిస్తామని రాంబాబు నాయి తదితరులు ప్రకటించారు. ఈ మేరకు ఓ తీర్మానాన్ని పద్మారావు గౌడ్ కు అందించారు. వారికీ పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణులను ప్రోత్సహిస్తున్నామని, వారి సాధక బాధకల్లో భాగస్వామ్యమవుతున్నానని పేర్కొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి



**యదార్థవాది, సికింద్రాబాద్, 21 నవంబర్:** సికింద్రాబాద్ నియోజక వర్గం సీతాఫల్మండి డివిజన్ లోని చిలుకల గూడ, కింది బస్తీ, శ్రీనివాస్ నగర్,మార్కండేయ నగర్ ప్రాంతాల్లో బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్తూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని అన్నారు. బీసీ నీ బిజెపి సీఎం అభ్యర్థిగా ప్రకటించారని పేర్కొన్నారు ఎస్సీ వర్గీకరణ బిజెపి తోనే సాధ్యమని,మోడీ నగరంలో జరిగిన ఓ సభలో ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజక వర్గం అభివృద్ధికి నోచుకోలేదని, తాను ఎమ్మెల్యే అయ్యాక సికింద్రాబాద్ రూపు రేఖలు మార్చుతామని వెల్లడించారు. సికింద్రాబాద్ నియోజక వర్గంలో ఏ బస్తీ చూసినా సమస్యలు పేరుకుపోయాయని,పార్శీ గుట్టను దత్తత తీసుకున్న ముఖ్యమంత్రి తిరిగి ఇటువైపు కూడా చూడలేదని అన్నారు.

## విద్యానగర్‌లో దొంగల దోపిడీ

### సుమారు రూ.20 లక్షల సొత్తు చోరీ



**యదార్థవాది, సత్తుపల్లి - 21, నవంబర్ :** సత్తుపల్లి పట్టణ పరిధిలోని విద్యానగర్ రోడ్ లో మంగళవారం తెల్లవారు జామున ఒక ఇంట్లో దొంగలు పడి దోచుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విద్యానగర్ కు చెందిన రతికంటి ప్రభాకర్ రావు ఇంట్లో ఈ చోరీ జరిగింది. కుటుంబ సభ్యులు తో కలిసి వారు ఆదివారం రాత్రి పంచ రామాలయాత్రకు వెళ్లారు. యాత్ర నుంచి తిరిగి మంగళవారం తెల్లవారు జామున 3.30 గంటలకు ఇంటికి వచ్చి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెనటనే స్థానిక పోలీసులకు విషయం చెప్పారు. గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళ్ళలు పగులగొట్టి బీరువాలో ఉన్న 260 గ్రాముల బంగారు ఆభరణాలు,1500 గ్రాముల వెండి ఆభరణాల తోపాటు ఒక లక్షా యాభై వేలు నగదు దొంగిలించినట్లు ప్రభాకర్ రావు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. మోహన్ రావు కేసు నమోదు చేసి ఫింగర్ ప్రింట్ నిపుణులు ను పిలిపించి దర్యాప్తు చేస్తున్నారు.

సోదాల సంగతి తెలుసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో చెన్నూరులోని వివేక్ ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా, పోలీసులు వారిని అదుపు చేస్తున్నారు. చెన్నూరు, బెల్లంపల్లిలో తనిఖీలు చేపట్టగా, మొత్తంగా 9 ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. ఇటీవల వివేక్ కు సంబంధించిన విశాఖ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా నుంచి విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఖాతాల్లోకి బదిలీ అయిన రూ.8 కోట్లు సైఫాబాద్ పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.ఇటీవల చెన్నూరు బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్, వివేక్ పై ఎన్నికల సంఘం, ఈడీకి ఫిర్యాదు చేశారు. డబ్బు సంచులతో చెన్నూరుకు వస్తున్నారని.. నేతలను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. తనను ఓడించేందుకు డబ్బులను తరలిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతకు ముందు బీజేపీలో ఉన్న మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి.. నామినేషన్ల పర్వానికి ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీ తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా వివేక్ కొనసాగారు. అనంతరం బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ నేతలతో చర్చల అనంతరం నవంబర్ 1న రాహుల్ గాంధీ సమక్షంలో వివేక్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం కాంగ్రెస్ వెంటనే చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది.

## కాంగ్రెస్ కు ఓటు వేసి ఆగం కావద్దు



యదార్థవాది, హైదరాబాద్, 21 నవంబర్ : హుస్నాబాద్‌ను మూడు ముక్క లు చేశామంటున్నారు.. కానీ, హుస్నాబాద్ మూ డు దిక్కుల అభివృద్ధి చెందుతోందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్‌కు మద్దతుగా హరీష్ రావు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ జరిగిన బీఆర్ఎస్ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ మేరకు హరీష్ రావు మాట్లాడుతూ.. వంద అబద్ధా లు అడైనా కాంగ్రెస్ అధికారంలోని రావాలని చూస్తోందని, గతి, సుతి లేని కాంగ్రెస్ నున్నమితే అగం అవుతామన్నారు. కర్ణాటకలో కాంగ్రెసొల్లు 5 గ్యారంటీలు అన్నారు, ఇప్పుడు అక్కడ ప్రజలు అగ్గైయి పోయినం అంటున్నారు..

మనం అగం కావద్దు అని పేర్కొన్నారు. కరోనా వచ్చినప్పుడు ప్రజలతో ఉందని బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. అప్పుడు కాంగ్రెస్ వాళ్లు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను నమ్మితే.. కైలాసం ఆటలో పెద్ద పాము మింగినట్టే అన్నారు. ఆరు గ్యారెంటీలు ఏమో కానీ, ఆరు నెలలకు ఒక్కరూ సీఎం అవుతారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కంటే బీఆర్ఎస్ మేనిఫెస్టో వందరెట్లు నయం అన్నారు. 3 గంటల కరెంటు ఇస్తే 3 ఎకరాలు పరుతుందని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. ఆయనకు హార్స్ పవర్ అంటే అర్థం తెలువదు కానీ పీసీసీ అధ్యక్ష పదవి మీద కూర్చున్నాడు అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ కంటే విరామం లేకుండ కరెంట్ ఇచ్చిన కేసీఆర్ రికాం లేకుండ గెలిపించాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా సతీష్‌ను మంచి మేజార్టీలో గెలిపించాలన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

యదార్థవాది, మేడ్చల్, 21 నవంబర్ : కుత్బుల్లాపూర్ లోని అన్ని బస్తీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిమెంట్ రోడ్లు రోజు త్రాగునీరు కల్పించినటువంటి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఈరోజు జరిగిన ఎన్నికల ప్రచారంలో బహదూర్ పల్లి లోని ఇందిరమ్మ కాలనీ సూరారం తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ అభిమానులు నాయకులు పాల్గొన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలందరికీ ఏమి కావాలో ఆలోచన చేసి ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ,దళిత బంధు, బీసీ బంధు, కెసిఆర్ కిట్టు లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలే కాకుండా సిమెంట్ రోడ్లు ,వీధి దీపాలు, ప్రతి ఇంటికి నల్ల లాంటి సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మల్లొకసారి గెలిపించి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ అభ్యర్థి కే పి వివేకానంద ప్రజలను అభ్యర్థించారు.

## కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు

(మొదటి పేజీ తరువాయి భాగం)

బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. అందులో మీకు ఎలాంటి అనుమానం అవసరం లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.మీరు కమల్ రాజ్‌ను గెలిపిస్తే లాభం జరగుదది కానీ.. ఈ భట్టి విక్రమార్కతో వచ్చేది ఏంది పోయేది ఏంది..? వట్టిగనే మిమ్మల్ని మాయమశ్చీంద్ర చేసి, నాకు ముఖ్యమంత్రి అని చెబుతుండు. ఆ పార్టీ గెలిస్తే కదా ముఖ్యమంత్రి. అదంతా అయ్యే పనికాదు. దళితవర్గం ఒక్క ఓటు కూడా భట్టి విక్రమార్కకు వేయొద్దు. ఈ పట్టి లేని భట్టి విక్రమార్కకు ఓటేస్తే మీకు వచ్చేది ఏంది..? పట్టులేనటువంటి, పట్టించుకోనటువంటి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏంది..? ఆయన నియోజకవర్గానికే ఆరు నెలలకు ఒకసారి వస్తడు. చుట్టపు చూపులా వచ్చే మనిషి. అంతే కదా..? అని కేసీఆర్ పేర్కొన్నారు.



యదార్థవాది, హనుమకొండ, 21 నవంబర్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వినయ్ భాస్కర్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నగరంలో భూ కబ్జాలు, బెల్ట్ షాపులు, గుట్కా గంజాయి పెరిగాయని అభివృద్ధి మాత్రం శూన్య మేనని 31 డివిజన్ న్యూశాయంపేటలో జరిగిన ప్రజాదీవెన యాత్రలో నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవెన యాత్ర మంగళవారం హన్మకొండ 31 వ డివిజన్ లో కాకతీయ హిల్స్ నుండి ప్రారంభమై పద్మాక్షి వాడ, చాకలివాడ, ఎస్.సి. కాలని హరిజనవాడ, కాపువాడ మీదుగా సాగి గాంధీ విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ.. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య మానవుల నడ్డి విరుస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో చౌక ధరల దుకాణంలో 11 రకాల సరుకులు ఇచ్చినం. నేడు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమె ఇచ్చి మోసం చేసింది. దారిద్ర్య రేఖువకు దిగువగా ఉన్న పేద ప్రజలకు ఉచితంగా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకుంది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం.విద్యార్థులకు ఫీజ్ రీ ఇమ్బర్స్మెంట్ ప్రవేశపెట్టి ఉన్నత చదువులు చదువుకోవటానికి అవకాశం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఈ రోజు ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చి ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.రెండు సార్లు అధికారంలో ఉండి కూడా పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు ఎం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంవత్సరానికి 100 చొప్పున 57 ఏళ్ళు దాటినా వారికీ కొత్త పెన్షన్లు ఇస్తానని చెప్పినారు ఇప్పటి వరకు ఏ ఒక్కరికి కొత్త పెన్షన్లు ఇవ్వలేదు. అర్హత ఉన్న వారికి కూడా వృద్దాప్య పెన్షన్లు వికలాంగుల పెన్షన్ లు రాలేదు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసింది. ఇప్పుడు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఏం ఏం చేస్తున్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలి. తెలంగాణా ఉద్యమకులు, మేధావులు, విద్యార్థులు కలిసి కట్టుగా ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కే.సి.ఆర్ ను గద్దె దించేందుకు సిద్ధం కావలి. ఆ శక్తి మీ దగ్గర ఉంది మీ ఓటే మీ ఆయుధం కాబట్టి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, డివిజన్ అధ్యక్షుడు అన్నేశ్వరపు సురేందర్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రాజాలి, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, మాజీ అధ్యక్షుడు సత్తు రమేష్, బండారి మురళి, కే. కృష్ణ, వేల్దండి రమేష్, గండ్రాతి యాదగిరి,ముక్క వేణు, పిండి రమేష్,వేల్పుల రమేష్, వేల్పుల మల్లయ్య, సత్తు శ్రీధర్, ఏ. రమణ కుమారి, కే.వసంత, బోల్లెన సురేందర్, సత్తు రాజేష్, బొల్లన రామదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ లు రెండు జూటా పార్టీలే

- పట్టభద్రులకు అన్యాయం చేసింది ఒకరు - ప్రజలని మోసం చేసింది మరొకరు
- ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చిన... ఆశీర్వదించండి.
- బీజేపీ జగిత్యాల అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి



యదార్థవాది, జగిత్యాల, 21 నవంబర్ : తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లు రెండు జూటా పార్టీలేనని బిజెపి జగిత్యాల అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి -ప్రవీణ్ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి, చల్ గల్ గ్రామాల్లోబిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న మోసలను వివరించేందుకే మీదగ్గరికి వచ్చానన్నారు. సరిగ్గా ఓట్ల టైం దగ్గర పడుతున్న సమయంలో జూటా పార్టీలకు కాకుండా, మీ కోసం పనిచేసే వారికి, మీ సంక్షేమం, అభివృద్ధి ఆకాంక్షిచే పార్టీకి ఓటు వెయ్యాలని కోరారు. నలభైఏళ్లుగా రాజకీయం చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనేక పదవులు అనుభవించిన, ప్రస్తుతం ఎమ్మెల్సీ పదవికాలం ఉన్న పోటీ చేస్తున్న ఆయనకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కేవలం వడ్ల కుప్పల పైకూర్చొని మాట్లాడ్డం కాదన్నారు. పట్టభద్రుల గురించి ఏనాడూ సభలో మాట్లాడలేదని, ఒక్క ధర్నా నిర్వహించలేదన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ కూడా తక్కువేం కాదని ప్రజలను మభ్యపెడుతూ మోసంచేస్తుందన్నారు. దళిత, బిసి బంధు, డబుల్ బెడ్ రూం ఇల్లు, వడ్డీ లేని రుణాలు, తరుగు పేరుతో దోపిడీకి పాల్పడుతున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. బుటకపు హామీలు, అబద్దాలతో మరోసారి అవకాశం కోసం వస్తున్నారని ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. రెండు ప్రభుత్వాల పనితీరు ప్రజలు గమనించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఐకేపి సెంటర్ ల అభివృద్ధి చేయడంతోపాటుగా, ధాన్యం కొనుగోళ్లలో తరుగు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

అంతకు ముందు బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు, రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. బిజెపి అభ్యర్థి కి ఓటు వేసి గెలిపించారు. ఈ కార్యక్రమం లో రూరల్ మండల అధ్యక్షులు నలవాల తిరుపతి, జిల్లా చేనేత కన్వీనర్ కొక్కులగణేష్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ్ రెడ్డి, అర్బన్ మండల ఇన్చార్జ్ జున్ను రాజేందర్, మండల ఉపాధ్యక్షులు ముంజాల శేఖర్ గౌడ్, తాటిపల్లి ఎంపీటీసీపూదరి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు బొమ్మ కంటి గంగాధర్, మల్లన్న శేఖర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ రాజిరెడ్డి, జనసేన కార్యకర్తలు, నాయకులు, యువకులు ,మహిళలు పెద్ద ఎత్తున, పాల్గొన్నారు.

## తెలంగాణ యువకుడికి అరుదైన గౌరవం

### అరుదైన అంతర్జాతీయ పురస్కారం




యదార్థవాది, దోర్నకల్ నవంబర్ 21 : తెలంగాణ యువకుడికి అత్యంత అరుదైన అంతర్జాతీయ పురస్కారం లభించింది. ప్రపంచంలోనే అత్యంత చిన్న వయసులో ఒక కంపెనీకి సీఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్నందుకు గానూ తెలంగాణకు చెందిన సురేష్ సంపంగికి ఈ అవార్డు లభించింది. థాయిలాండ్ లో జరిగిన ఒక అంతర్జాయ వ్యాపార సదస్సులో రాయల్ బ్యాంకాక్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ థారడోల్ థోంగ్రాంగ్, ఫ్రాన్స్ క్వీన్ ప్రిన్సెస్ ఇసాబెల్ లాఫోర్జ్ సమక్షంలో సురేష్ సంపంగి ఈ అవార్డు స్వీకరించారు.సురేష్ సంపంగి 28 ఏళ్ల వయసులోనే సంపంగి రియాల్టీ అండ్ ఇన్ఫ్రా కంపెనీకి సీఈవోగా నియమితులయ్యారు.కంపెనీని స్థాపించిన ఏడాదిలోనే 100 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించి తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనం సృష్టించారు.రియల్ ఎస్టేట్ అంటే భూములు అమ్మడం కాదనీ పంట భూముల్లో అరుదైన పంటలు పండించి వాటిని రైతులకు పంచడం అనే సరికొత్త కాన్సెప్ట్ తో సురేష్ సంపంగి సంచలనం సృష్టించారు. హైదరాబాద్ లో అరుదైన జాతికి చెందిన డేట్స్ పండిస్తూ వాటి లాభాల్ని తమ వెంచర్ లో భూములు కొన్న వారికి పంచుతున్నారు.సంపంగి రియల్టీ అండ్ ఇన్ఫ్రా కంపెనీ తెలంగాణ వ్యాప్తంగా అనేక కార్యకలాపాలు నిర్వర్తిస్తోంది.రియల్ ఎస్టేట్,ఇన్ఫ్రాస్ట్రక్చర్,బయో ఫార్మింగ్, హాస్పిటాలిటీ,సినీ నిర్మాణం ఇలా అనేక రంగాల్లో విస్తరించింది. మార్కెటింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సురేష్ సంపంగి ఎంబీఏ గోల్డ్ మెడలిస్ట్ ఈ నేపథ్యంలో కంపెనీ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రియల్ ఎస్టేట్ ను రైతుల మధ్య లాభాల పంపిణీ అనే కాన్సెప్ట్ తో సరికొత్త పంథా తొక్కించారు. దాదాపు ఐదు వందల మంది ఉద్యోగులు పని చేస్తున్న ఈ సంస్థ ఛైర్మన్ సంపంగి రమేశ్ గత ఏడాది కంపెనీ ముఖ్య ఉద్యోగులందరికీ ఖరీదైన కార్లు కొనిచ్చి వార్తల్లోకెక్కారు సంపంగి రమేశ్.. ఈ నేపథ్యంలో థాయిలాండ్ దేశపు అత్యున్నత పురస్కారం సంపంగి గ్రూప్ ఈసీవో సురేష్ సంపంగిని వరించడం విశేషం ఇంటర్నేషనల్ అఛీవర్స్ కాన్ఫరెన్స్ అండ్ అవార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో బ్యాంకాంక్ లో నవంబర్ 18న సురేష్ సంపంగి ఈ అవార్డు స్వీకరించారు.ఆత్మనిర్భర్ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ వాణిజ్యం అవకాశాలు అనే అంశంపై అఛీవర్స్ సంస్థ ఈ సదస్సును నిర్వహించింది.ఇందులో ప్రపంచ దేశాల నుంచి పలువురు సుప్రసిద్ధ వ్యాపార వేత్తలు పాల్గొన్నారు. ఈ సదస్సులో మన భారత్ నుంచి పాల్గొన్న సురేష్ సంపంగికి 28 ఏళ్ల ప్రాయంలోనే ఒక అతి పెద్ద సంస్థకు సీఈవోగా వ్యవహరిస్తున్నందుకు అవార్డు అందజేశారు.వరల్డ్ యంగెస్ట్ ఈసీవోగా ఆ పురస్కారాన్ని అందుకున్న తొలి తెలుగు యువకుడు సంపంగి సురేష్ కావడం మరో విశేషం.



యదార్థవాది, విశాఖపట్నం, 21 నవంబర్: డెమోక్రటిక్ జర్న లిస్ట్ యూనియన్ ఆంధ్ర రాష్ట్ర కమిటీ 9మంది సభ్యులుతో నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షుడుగా మరీదు ప్రసాద్ బాబు, ప్రధాన కార్యదర్శిగా హెచ్ సంజయ్ రెడ్డి ఎన్నికయ్యారు. కోశాధికారిగా ఆర్ సూర్యనారా యణ ఉపాధ్యక్షులుగా కె.చంద్రరావు డి.అప్పారావు యువిరావులు కార్యదర్శిలుగా సుంకాలు నాగేశ్వరరావు బి.శ్రీరామమూర్తి పిళ్ళా సతీష్ బాబులు ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల నుంచి 70 మంది ప్రతినిధులు హాజరయ్యారు. సోమ మంగళవారం రెండు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించారు. తరగతుల అనంతరం నూతనంగా రాష్ట్ర కమిటీ ఎన్నిక జిల్లాల ప్రతినిధులు ప్రజాస్వామిక పద్ధతిలో నాయకత్వం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారులుగా జాతీయ కో ఆర్డినేటర్ లు బిఎన్ చారి బి.మోహన్ రమేష్ కృష్ణం రాజు వ్యవహరించారు. రాబోయే రోజుల్లో యూనియన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల విస్తృతమైన ప్రచారం చేసి కమిటీలు వేయాలని తీర్మానం చేశారు అర్హులైన వివిధ సంస్థలలో పనిచేసే జర్నలిస్ట్ అందరికి అక్రెడిటేషన్ లు ఇళ్ల స్థలాలు వైద్యం పిల్లలకు ఉచిత విద్య వైద్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం నిరంతరం చేస్తుందని నూతన కమిటీ పేర్కొంది.

## డబ్బు సంచులతో వస్తున్న బెంగళూరు బ్రదర్స్ కు బుద్ధి చెప్పండి

భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి



యదార్థవాది, భువనగిరి, 21 నవంబర్: డబ్బు సంచులతో వస్తున్న బెంగళూరు బ్రదర్స్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లోఆయన పాల్గొన్నారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టో మరియు తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత భువనగిరి నియోజకవర్గంలో చేసే అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బిజెపి నేతృత్వం నేతృత్వంలో డబ్బులు ఇంజన్ సర్కార్ ఏర్పడడం ఖాయమని అంచనాలకు మించి బిజెపికి అన్ని వర్గాల ఆదరణ లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా రైతులు ఎస్సీలు బలహీన వర్గాలు కలిసి రావడం బీజేపీకి శుభ పరిణామం అని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, వాడయిగూడ గ్రామ సీనియర్ బిజెపి నాయకుడు సురేష్ గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9న ఇందిరమ్మ రాజ్యం

(మొదటి పేజీ తరువాయి భాగం)

రాజ్యంలో ఏమీ రాలేదని.. పేదలకు ఇళ్లు, విద్యార్థి, నిరుద్యోగు లకు ఉద్యోగాలు ఏవీ రాలేదని, ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని, గ్రామాల్లో బళ్లు, రోడ్లు, కరెంటు, కాలేజీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయన్నారు. గడీల పాలనలో ప్రత్యేకంగా వచ్చినదేమైనా ఉందంటే అది 1800 బార్ షాపులు, 3 వేల వైన్ షాపులు, 62 వేల బెల్టు షాపులేనని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం వల్లే తెలంగాణకు ఇవ్వాళ ఒక్క హైదరాబాద్ నుంచే రూ.70 వేల కోట్ల ఆదాయం వస్తోందని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు, హైటెక్ సిటీ, మెట్రో రైలు, పాలమూరుకు, గద్వాలకు రైలు మార్గాలు, జాతీయ రహదారులు ఇందిరమ్మ రాజ్యంలోనే వచ్చాయని వివరించారు. దొరల తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, కేసీఆర్ ఇంట్లో మాత్రం ఆయనకు సీఎం పదవి, ఆయన కొడుక్కు, అల్లునికి మంత్రి పదవులు, కూతురు కవితకు ఎమ్మెల్సీ పదవి, సడ్డకుని కొడుకు సంతోషకు ఎంపీ పదవి వచ్చాయని విమర్శించారు. ఇందుకోసమేనా వేలాది మంది యువకులు ఆత్మబలిదానాలు చేసుకొని తెలంగాణ సాధించిందని రేవంత్‌రెడ్డి నిలదీశారు. ప్రజల్ని వంచించి పాలన సాగిస్తోన్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వంద మీటర్ల లోతులో బొందపెట్టాలని అన్నారు.

### పాలమూరుకు ఒరిగిందేమీ లేదు

కేసీఆర్ 2009లో కరీంనగర్ నుంచి పారిపోయి వస్తే పాలమూరు ప్రజలు నమ్మి భుజాలపై మోశారని, పూలపల్లకిలో ఎక్కించి ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపితే, రాష్ట్ర మొచ్చాక పాలమూరుకు ఏమీ చేయకుండా అన్యాయం చేశారని రేవంత్ దుయ్యబట్టారు. పదేళ్లలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని, ఇక్కడ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగ యువతకు ఉపాధి ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. డిసెంబరు 9న తెలంగాణలో దొరల రాజ్యాన్ని భూస్థాపితం చేసి, ఇందిరమ్మ రాజ్యం తెస్తానని, నల్లమల బిడ్డగా తాను శపథం చేస్తున్నానని హర్షధ్వానాల నడుమ ప్రకటించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యమే రాకపోతే నేటికీ తెల్లవాళ్ల బానిసత్వంలోనే మగ్గేవాళ్లమని చెప్పారు. ఏపీలో పార్టీ ఉనికి కోల్పోతుందని తెలిసి, కేంద్రంలో అధికారానికి దూరమవుతామని తెలిసి కూడా సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని, ఆమె తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా వద్దనో, బిర్లా మందిర్ మెట్ల వద్దనో బిచ్చమెత్తుకుంటూ బతికేదన్నారు. 2004లో కాంగ్రెసతో కలవడం వల్లే, రబ్బర్ చెప్పులు వేసుకొని తిరిగే హరీశ్‌రావు రాష్ట్ర మంత్రి అయ్యారని చెప్పారు.



**యదార్థవాది, హుస్నాబాద్, 21 నవంబర్:** చిగురు మామిడి మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి, బీఆర్ ఎస్ రాష్ట్ర యువనేత ఇంద్రనీల్ లతో కలిసి ఐ ఓ సి పెట్రోల్ పంపు నుండి చిగురుమామిడి బస్టాండ్ చౌరస్తా వరకు వేల మంది గులాబీ శ్రేణులు, ఒగ్గుడోలు, కోలాటాలు, దప్పు చప్పుళ్ళు, బతుకమ్మలు, బోనాలతో మహిళలు, యువకులు కదిలి రాగా మంగళవారం రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు.హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ 2014, 2018లో ఆశీర్వదించారు నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశాను మున్ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నా ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎలక్షన్లప్పుడు కనబడే టూరిస్టులను నమ్మవద్దని గుట్టలు మాయం చేసేందుకు ప్రతిపక్ష పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని వారి కుట్రలకు గురికావద్దని ప్రజానీకానికి తెలిపారు. హరీష్ రావు మాట్లాడుతూ సతీషన్న గెలుపు ఖాయం అయిందని అందరివాడు, పేదల పక్షపాతి, చదువుకునే పిల్లలకు అన్నం పెట్టి, ఆకలి తీర్చాడు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాడు, నియోజకవర్గానికి రోడ్లు, విద్య, వైద్య మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేసిండు ఆశీర్వదించండి అని కోరారు.

## గెలిపిస్తే పవర్లూమ్ క్లస్టర్

**యదార్థవాది, సిరిసిల్ల, 21 నవంబర్:** రాజన్న సిరిసిల్లలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాణి రుద్రమ మాట్లాడుతూ.. నన్ను గెలిపిస్తే సిరిసిల్లకు పవర్ లూం క్లస్టర్ మంజూరి చేపిస్తాను అని హామీ ఇచ్చారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో నన్ను గెలిపించండి అని కోరారు. పద్మశాలలు పొందించిన ఊరు సిరిసిల్లా.. విద్యాసాగర్ రావు టెక్స్ టైల్ పార్క్ తెచ్చారు అని ఆమె పేర్కొన్నారుఆ పేరల్ పార్కా ఇంత వరకు కంప్లీట్ కాలేదు అని సిరిసిల్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డి చెప్పుకొచ్చారు. నేత కార్మికుల జీవితాలు మారా లేదు.. అనేక మంది అసాములు కార్మికులు ఉండే వారు.. గుప్పెడు మంది చేతుల్లా బతుకమ్మ చీరలు ఉన్నాయన్నారు. సిరిసిల్లలో నన్ను దీవించండి.. నేత కార్మికులకు బీజేపీ పక్షాన పవర్ లూం క్లస్టర్ ఏర్పాటు చేస్తానని నేతన్న సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పవర్ లూం క్లస్టర్ ఏర్పాటు కోసం బాండు పేపర్ ను విడుదల చేశారు. బాండు పేపర్ ను రాణి రుద్రమ రెడ్డి చదివి వినిపించారు.

## అప్పుల రాష్ట్రంగా తెలంగాణ

**యదార్థవాది, హైదరాబాద్, 21 నవంబర్:** తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వెంగళ్‌రావునగర్‌లోని ముగ్ధ బాంకెట్ హాల్ లో నిర్వహించిన మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. 2014లో ఆంధ్రా తెలంగాణ విభజన జరిగినప్పుడు తెలంగాణ వద్ద చాలా సొమ్ము ఉండేది.. అలాంటి రాష్ట్రాన్ని కేసీఆర్ సర్కార్ అప్పుల రాష్ట్రంగా మార్చిండు.. తెలంగాణలో ప్రభుత్వానికి రెవెన్యూ తీసుకొచ్చే ప్రాంతం హైదరాబాద్.. కానీ అలాంటి తెలంగాణను రెవెన్యూ లోటుకు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని ఆమె ఆరోపించారు. కేంద్రం తీసుకువచ్చిన పాలసీ వల్లే హైదరాబాద్ కు అంతర్జాతీయ కంపెనీలు వస్తున్నాయి.. వేల కోట్ల పెట్టుబడి పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని నిర్మలా సీతారామన్ చెప్పుకొచ్చారు. కుటుంబ పార్టీ పాలనలోనూ.. నిధులు సద్వినియోగపరుచుకోవడంలోనూ విఫలమైంది అని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. నవంబర్ 30న జరగబోయే ఎలక్షన్స్ తెలంగాణకు చాలా ముఖ్యమైనవి.. ఈ ఎన్నికల ప్రాముఖ్యతను ప్రజలకు తెలపాలి.. బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచి పోయింది.. దళితుడిని సీఎం చేస్తానన్న హామీ ఎటు పోయింది?.. కోవిడ్ సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినకుండా.. భవిష్యత్ లో రాష్ట్రాలపై భారం పడకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది అని ఆమె చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం లేదు.. కేంద్రం పెట్రోల్ ధరలు తగ్గించినా.. కేసీఆర్ పెట్రోల్ మీద వ్యాట్ తగ్గించకుండా, బీజేపీపై దురదజల్లే ప్రయత్నం చేశారు.. పార్టీ పేరు నుంచి తెలంగాణ అనే పదాన్ని తీసేసి.. మళ్లీ ఇప్పుడు తెలంగాణ గురించి మాట్లాడుతున్నారు అని నిర్మలా సీతారామన్ అన్నారు.

### సోనియా, రాహుల్‌పై ఈడీ గురి

## 751 కోట్ల ఆస్తులు అటాచ్

(మొదటి పేజీ తరువాయి భాగం)

నిరోధక చట్టం కింద నేషనల్ హెరాల్డ్ పబ్లిషర్ అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌పై, దాని హోల్డింగ్ కంపెనీ యంగ్ ఇండియన్‌పై ప్రొవిజనల్ అటాచ్‌మెంట్ ఆర్డర్‌ను జారీ చేసినట్లు ప్రకటించింది. దేశంలోని పలు నగరాల్లో 661.69 కోట్ల విలువైన అక్రమ స్థిరాస్తులను అసోసియేటెడ్ జర్నల్స్ కలిగి ఉన్నదని, ఆ కంపెనీలో షేర్ల రూపంలో 90.21 కోట్ల విలువైన ఆస్తులు యంగ్ ఇండియన్ అధీనంలో ఉన్నాయని పేర్కొంది. అసోసియేటెడ్ జర్నల్స్ కంపెనీ, కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ బేరర్లు.. పార్టీ దాతలను, వాటాదారులను మోసగించారని ఆరోపించింది. ఈ కేసులో ఈడీ అధికారులు ఇప్పటికే సోనియా, రాహుల్, ఖర్గేలను ప్రశ్నించారు. యంగ్ ఇండియన్ కంపెనీలో సోనియా, రాహుల్‌లకు 38 వాటాలున్నాయి. కాగా ఈడీ చర్యపై కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ స్పందిస్తూ, ఈ కేసులో మోసం జరిగిందని ఇప్పటిదాకా ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు. 5 రాష్ట్రాల ఎన్నికల దృష్ట్యా ప్రజల దృష్టి మళ్లించడానికే బీజేపీ ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.

తొమ్మిదేండ్లు అధికారంలో ఉండి దళితులను మోసపూరిత వాగ్దానాలతో మోసం చేసిన KCRకి ఈ ఎన్నికలలో దళితులు,బలహీనవర్గాలు ఓటు ద్వారా తగిన రీతిలో బుద్ది చెప్పి నాయిని రాజేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలనీ కోరారు. అంబేద్కర్ ఆశయాలను తుంగలోతొక్కి దళితుల్ని ముఖ్యమంత్రి చేస్తానన్న హామీ ఏమయ్యింది. దళితులకు మూడెకరాలభూమి ఇస్తానన్న హామీ ఏమయ్యింది. డబుల్ బెడ్రూం ఇస్తానన్న హామీ ఏమయ్యింది. దళితులనుపారిశ్రామిక వేత్తలను చేస్తానన్న హామీ ఏమయ్యింది. దళితులకు ఇస్తానన్న దళితబంధు హామీఏమయ్యింది. దళితబంధు దగా అయ్యింది. KG to PG ఉచిత విద్య అని చెప్పి హామీ ఏమయ్యింది.మోసపూరిత పథకాల పేరుతో ఎమ్మెల్యే జేబులు నింపే BRS పార్టీకి బుద్ధి చెప్పాలని బలహీనవర్గాలు కలసికట్టుగా సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ ను అన్ని రంగాలలో అదోగతి పాలుచేసి పదవులను అనుభవించి మరొకసారి మాయమాటలతో వచ్చే BRS నాయకులను తగిన రీతిలో ఓటు ద్వారా బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీ




కి కానుకగా ఇవ్వాలి. BRS పార్టీ కాంట్రాక్టర్లకు జేబులు నింపే పథకాలు, కాంగ్రెస్ పథకాలు పేదల జీవితాల్ని సంపన్నం చేసే పథకాలు. బడుగు, బలహీన వర్గాల వారు ఆలోచించి కాంగ్రెస్కు ఓటు వేసి దళిత వ్యతిరేకులైన BRS పార్టీని చిత్తుగా ఓడించి తెలంగాణలో కాంగ్రెస్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆల్ ఇండియా దళిత్ రైట్స్ ఫెడరేషన్ తరపున ప్రజలందరికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నేతలు రాజు, కృష్ణ, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఆలోచించకుండా ఓటు వేసి వృధా చేసుకోవద్దు

- సింగరేణి నిర్వాసితులకు బీఆర్ఎస్ సర్కార్‌లోనే న్యాయం
- సిరిపురం బ్యారేజీని టూరీజంగా తీర్చిదిద్దుతా
- కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి..సంక్షేమ ఫలాలు సాధ్యం
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



**యదార్థవాది, మంథని, 21 నవంబర్:** ఎన్నికలు వస్తే ఆగమై ఆలోచన చేయకుండా ఓటు వేసి వృధా చేసుకోవద్దని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా మంగళవారం మంథని మండలం అక్కెపల్లి, మల్లేపల్లి,సిరిపురం, బెస్తపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి ఐదేండ్ల కాలాన్ని వృధా చేసుకున్నామని మంథని ప్రజలు గ్రహించారని, ఏ గ్రామానికి వెళ్లినా సీఎం కేసీఆర్‌పాలనను స్వాగతిస్తూ బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలుస్తామని చెబుతున్నారని అన్నారు. 2014లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే నాలుగేండ్లు ఎంతో అభివృద్ధి చేశానని, 2018లో కాంగ్రెస్‌కు ఓటు వేసి ఐదేండ్ల అభివృద్ధిని దూరం చేసుకున్నామని అన్నారు. ఆనాడు ఎమ్మెల్యేగా సింగరేణి ప్రభావిత గ్రామాల్లోని నిర్వాసితుల సమస్యలు పరిష్కరించామని, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు, ఎక్స్‌గ్రేషియలాంటివి ఇప్పించిన చరిత్ర తనదేనని అన్నారు. సింగరేణి సంస్థ కోసం భూములు ఇండ్లు త్యాగం చేసిన నిర్వాసితులను గత ప్రభుత్వాలు ఏనాడు పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే న్యాయం జరిగిందన్నారు. అక్కెపల్లి గ్రామాన్ని ఇంకా సంస్థ స్వాధీనం చేసుకోలేదని, కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. నిర్వాసితుల పక్షాన నిలబడి సింగరేణి అధికారులతో పోరాటం చేశామని, అదే విధంగా అక్కెపల్లి నిర్వాసితుల కోసం అవసరమైతే పోరాటం చేస్తామని అన్నారు. సింగరేణి ఓసీపీల్లో ఈ ప్రాంతానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అదే విధంగా సిరిపురం బ్యారేజీనీ టూరీజంగా తీర్చిదిద్ది ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. అంతేకాకుండా ప్రాజెక్టులో చేపలు పెంచి ఈ ప్రాంతంలోని ముదిరాజ్‌లు, రైతులు, మత్స్యకారులు పట్టుకునే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. బ్యారేజీతో కొన్ని ఇబ్బందులు ఉన్నా వాటిని పరిష్కరించేలా చూస్తామన్నారు. ఒకవైపు టూరిజంలా రూపుదిద్దుకుంటే సందర్శకుల తాకిడి పెరుగుతుందని, తద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అలాగే మత్స్య సంపద పెరిగితే ఆయా వర్గాలకు సైతం ఉపాధి లభిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మన తరాలు బ్యారేజీ ప్రతిఫలాలు అనుభవిస్తారని ఆయన చెప్పారు. గత తొమ్మిదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, రాష్ట్రంలో మూడోసారి ప్రభుత్వం రాగానే మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. ఇప్పటికే 24గంటల కరెంటు, రైతు బీమా, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, పింఛన్‌లు అందిస్తున్నామని, సీఎం కేసీఆర్ మూడోసారి కాగానే పింఛన్‌లు, రైతుబంధు పెంపు,రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మిపేరిట ప్రతి గృహిణీకి ఇంటి అవసరాలకు రూ.3వేలు, రూ,400లకే గ్యాస్ సిలండర్ అందించనున్నట్లు ఆయనచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సాధ్యమవుతాయన్నారు. ఈనాడు సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తుంటే మేం చేస్తామంటూ ఆరు అబద్దపు పథకాలతో మన ముందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ పథకాలతో పాటు తాను సొంతంగా కొన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు పెండ్లి, హైదరాబాద్‌లో చదువుకునే పేదవిద్యార్థులకు హస్టల్ వసతి కల్పించి పైసా ఖర్చు లేకుండా చదవిస్తానన్నారు. అలాగే గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరీ చేయించి మూడు లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి ఇంటినిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఐదేండ్లు అవకాశం ఇస్తే ఏమీ చేయనోళ్లు మళ్లీ ఓట్ల కోసం మన వద్దనే వస్తున్నారని, వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని, ఐదేండ్లు మీ సేవకుడిలా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# సజావుగా కౌంటింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- కౌంటింగ్ ఏజెంట్లకు, సిబ్బందికి వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలి
- మంథని జేఎన్టీయూ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**యదార్థవాది, మంథని, 21 నవంబర్:** అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేందుకు అవసరమైన సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించి కౌంటింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ డిసెంబర్ 3వ తేదీన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని, పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గం కౌంటింగ్ జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కౌంటింగ్ కు హాజరయ్యే సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన బారీకేడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ భవనం ఆవరణలో గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని, నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ ఏజెంట్లు వచ్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రతి ఒక్కరికి నిర్దేశించిన మార్గాలను సూచిస్తూ అవసరమైన చోట్ల సూచిక బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ నిర్వహణ సమయంలో ఎన్నికల పరిశీలకుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని, అందులో సీసీ కెమెరాలు, వేగవంతమైన నెట్ సౌకర్యం, కంప్యూటర్ లు, సీటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలో మూడు నియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపైఅధికారులకు పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ లో, కారిడార్ లో జరిగే విషయాలు కూడా రికార్డ్ చేసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

కౌంటింగ్ హాళ్ళలో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రతి కౌంటింగ్ హాల్ కు మెటల్ మెష్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

కౌంటింగ్ సమయంలో వచ్చే కౌంటింగ్ ఏజెంట్ల కోసం టాయిలెట్ల సౌకర్యం, కౌంటింగ్ హాళ్ల వద్ద ఏజెంట్ల కోసం త్రాగునీటి వసతి కల్పించాలని, కౌంటింగ్ లో పాల్గొనే సిబ్బంది కోసం భోజన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జెఎన్టియు కళాశాలలో ఉన్న సెమినార్ హాల్లో మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ కౌంటింగ్ వివరాలు సకాలంలో మీడియాకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మంథని రిటర్నింగ్ అధికారి వి.హనుమ నాయక్, తహసిల్దారులు రాజ్ కుమార్, కుమార స్వామి, రామ్ మోహన్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రం నిర్వహిస్తున్న స్వతంత్ర అభ్యర్థి అయిన బర్రెలక్క అలియాస్ శిరీష సారథ్యంలో సాగుతున్న ఎన్నికల ప్రచారంలో ఉండగా తన సోదరుడిపై విచక్షణారహితంగా చేసిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి గానే పరిగణించాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మన పల్లి శ్రీనివాసు అన్నారు ఏ పార్టీకి చెందిన వారైనా ఎంతటి వారైనా గాయ పరిచిన వారిని వెంటనే అదుపులోనికి తీసుకొని చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు, జిల్లా పోలీసు అధికారులు స్పందించి వెంటనే బర్రేలక్కకు రక్షణ సిబ్బందిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులకే కాకుం డా బరిలో నిలిచిన అభ్యర్థులు అందరికీ రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ఆయన గుర్తు చేశారు. రాజకీయ ప్రముఖులు రాజకీయాలకు అతీతంగా జరిగిన దాడిని ఖం డించాలని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాలను తుమ్మనపల్లి కోరారు.

హైదరాబాద్ లో ఓటింగ్ కేంద్రాలు ఇవే

హైదరాబాద్, నవంబర్ 21, (న్యూస్ పల్స్)

తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం లెక్కింపునకు సంబంధించి ఇప్పటి నుంచే సర్వం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 49 లెక్కింపు కేంద్రాలను ఎంపిక చేసింది. ఇప్పటికే పనులు స్టార్ట్ చేసింది ఈసీ.హైదరాబాద్ మహానగరంలో అత్యధికంగా 14 లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు ఎన్నికల సంఘం అధికారులు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మిగిలిన 13 నియోజకవర్గాలకు విడిగా కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మిగిలిన జిల్లాల్లో ఒక్కొటి చొప్పున ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

## 49 ఓట్ల లెక్కింపు కేంద్రాల వివరాలు

ముషీరాబాద్ – ఏవీ కళాశాల, దోమల్ గూడ.
మలక్‌పేట – ఇండోర్ స్టేడియం, అంబర్ పేట, రెడ్డి ఉమెన్స్ కళాశాల, నారాయణగూడ,
ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ – కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం, యూసుఫ్ గూడ.
సనత్ నగర్ – కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఓయూ క్యాంపస్.
నాంపల్లి – జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్, మాసబ్ ట్యాంక్.
కార్వాన్ – ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మాసబ్ ట్యాంక్.
గోషామహల్ – తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి.
చార్మినార్ – కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాల, నాంపల్లి.
చాంద్రాయణగుట్ట – నిజాం కళాశాల, బషీర్ బాగ్.
యాకత్ పురా – సరోజిని నాయుడు వనితా మహా విద్యాలయ, నాంపల్లి.
బహదూర్ పురా – అరోరా కళాశాల, బండ్లగూడ.
సికింద్రాబాద్ – డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్, ఓయూ.
కంటోన్మెంట్ – వెస్లీ కళాశాల, సికింద్రాబాద్.

**రంగారెడ్డి జిల్లాకు సంబంధించి ఓట్ల లెక్కింపు:**

ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల ఎక్కింపు సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాల, ఎల్బీ నగర్ నియోజకవర్గ లెక్కింపు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, రాజేంద్ర నగర్, చేవెళ్ల, షాద్ నగర్ నియోజకవర్గాల కౌటింగ్ లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాల, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలకు సంబంధించి బాలయోగి స్టేడియం, గచ్చిబౌలిలో ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది.ఇక తెలంగాణ వ్యాప్తంగా నవంబర్ 30వ తేదీన ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా, డిసెంబర్ 3వ తేదీన కౌటింగ్ చేపట్టేందుకు ఎన్నికల సంఘం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## తెలంగాణలో మాఫియా రాజ్యం

**యదార్థవాది, హైదరాబాద్, 21 నవంబర్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార జోరుని బీజేపీ మరింత పెంచింది. ఇప్పటికే ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, నితిన్ గడ్కారీ, నిర్మలా సీతారామన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితరులు తెలంగాణ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. తాజాగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కూడా ఇక్కడ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గం దోమలగూడలో బీజేపీ అభ్యర్థి పూస రాజు తరపున పార్టీ రాష్ట్రాధ్యక్షుడు కిషన్ రెడ్డితో కలిసి ఫడ్నవీస్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా కేసీఆర్ నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రచారం ఆర్భాటం తప్ప కేసీఆర్ వల్ల తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదంటూ బీఆర్ఎస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్న ఆయన.. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ప్రజలు గెలిపించాలని కోరారు.తెలంగాణలో మాఫియా రాజ్యం నడుస్తోందన్నారు.

## 80+ ఇంటి వద్దే ఓటు

(మొదటి పేజీ తరువాయి భాగం)

కూర్చుంటే.. ఆయన కింద ఎందుకు కూర్చున్నారు!? అంటారా!? 80 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకోవడాన్ని పెద్దపల్లి పట్టణం అమర్ నగర్‌లో మంగళవారం ఆయన పరిశీలించారు. ఓ వృద్ధురాలి ఇంట్లో ప్రక్రియ జరుగుతుండగా ఆయన లోపలికి వెళ్లారు. కుర్చీలు లేకపోవడంతో అక్కడున్న సిబ్బంది లేచి కుర్చీ ఇవ్వబోగా, వారిని వారించి కింద మోకాళ్లపై కూర్చొని ఓటింగ్ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు.



యదార్థవాది, నల్లగొండ, 21 నవంబరు : ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో.. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులకు అర్హులైన వారికి ఇంటి నుంచే ఓటు వేసే "హోం ఓట్ కాస్టింగ్" కొనసాగుతుంది. అర్హులైన వారికోసం ఈ సౌకర్యాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. ఫామ్-12 ఆ దరఖాస్తు చేసుకున్నవారికి.. అర్హులైన 80 ఏళ్ళు దాటిన వృద్ధులు, 40 శాతానికి పైబడి నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు.. కొన్ని చోట్ల 27 వ తేదీ లోపు హోమ్ ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నారు. పోలింగ్ కేంద్రంలో మాదిరిగానే పోలింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ సహా బ్యాలెట్ బాక్స్ వంటి వాటితో ఓటర్ ఇంటి దగ్గరికి టీం సెక్యూరిటీతో సహా వెళ్తుంది. ఇక ..ఉమ్మడి నల్లగొండ జిల్లాలో.. 17 వెల 383 మంది 80 ఏళ్లకు పైబడిన వృద్ధులకు.. 32 వేల 302 మంది అస్సలు నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు హోం ఓటింగ్ సౌకర్యాలు వినియోగించుకోనున్నారు.

## రెచ్చిపోతున్న అభ్యర్థులు

యదార్థవాది, గద్వాల, 21 నవంబరు :గద్వాల నియోజకవర్గంలో ఇరువురి అభ్యర్థుల మధ్య మాటల వార్ మొదలైంది. రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ ఉన్నారు. బిడ్డ పాతాళానికి తొక్కుతా ఏమనుకుంటావని ఒకరంటే, మరొక అభ్యర్థి శాంతంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు కార్యకర్తలు కూడా రెచ్చిపోవద్దని శాంతింపచేస్తున్నారు. గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత తీరుపతయ్య తాను చేస్తున్న ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థిపై విరుచుకుపడ్డారు. అసభ్య పదజాలాలతో విరుచకపడ్డారు. రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దని మాటలు కూడా కార్యకర్తలు విని రెచ్చిపోవద్ద బీఆర్ఎస్ తీబ అభ్యర్థి కృష్ణమోహన్ రెడ్డి అంటున్నారు. ఈ మాటల యుద్ధం ఇప్పుడు గద్వాల నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది ఇప్పుడు ఈ మాటలే ఎంతవరకు దారితీస్తాయని అందరిలో భయం కూడా నెలకొంది.

## మెట్రో చాట్ విత్ మధు యాష్కీ గౌడ్

యదార్థవాది, హైదరాబాద్, 21 నవంబరు : టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ వినూత్న ప్రచారానికి తెర లేపారు.. సాధారణ ప్రజల్లో ఒకడిగా కలిసిపోయి ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ నుండి ప్రయాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికులతో మాట్లాడుతూ వారి కష్టనష్టాలను తెలుసుకు న్నారు. ముఖ్యంగా ఐటి ప్రొఫెషనల్స్ మరియు ఇతర ఉద్యోగుల తో మాట్లాడారు. మెట్రో ప్రాజెక్టు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వము ప్రారంభించింది.

నేడు నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించ డమే కాకుండా సమయాన్ని కూడా ఆదా చేస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజనరీ పార్టీ. ఏ ప్రాజెక్టు రూపొందించిన భవిష్యత్ తరాలకు బ్రహ్మాండంగా ఉపయోగపడేలా కలకాలం నిలిచేలా ఉంటుంది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన రెండేళ్లకి ప్రమాద దశకు చేరింది. జవహర్ లాల్ నెహ్రూ హయాంలో కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇప్పటికి చెక్కుచెదరలేదని అది కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజా ధనం విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తూ, కమిషన్లు కాంట్రాక్టులు అంటూ తెలంగాణలో విధ్వంసం సృష్టించారు. భవిష్యత్తు తరాల నిధిని కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒకటేనని. ప్రజలు విశ్వాసముంచి మీకోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం ఈసారి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేయాలని కోరారు.

## చిత్తూరు జిల్లాలో దారుణం..

### మహిళను తగలబెట్టిన దుండగులు

యదార్థవాది, చిత్తూరు, 21 నవంబరు : చిత్తూరు జిల్లా సోమల మండలంలో దారుణం జరిగింది. సోమల జగనన్న కాలనీ సమీపంలో గుర్తుతెలియని మహిళ మృతదేహన్ని మంగళవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు పరిశీలించగా మహిళను పెట్రోల్ పోసి కాల్చి చంపినట్లు గుర్తించారు. సగం శరీరం కాలిపోవడంతో గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహం ఉంది. సంఘటన స్థలంలో మద్యం బాటిళ్లు గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బీజేపీని గెలిపిస్తే?

(మొదటి పేజీ తరువాయి భాగం)

గెలిపిస్తే చేసిందేమిటి? తాగి పండుకోవడం తప్పు? దేశమంతా ఇండ్ల మంజూరు చేస్తున్న మోదీ ప్రభుత్వం తెలంగాణకు 2.4లక్షల ఇండ్లకు నిధులిస్తే వాటిని దారి మళ్లించిన కేసీఆర్ ఒక్క ఇల్లు అయినా మీకు ఇవ్వలేదు. ఇక్కడి ఎమ్మెల్యే ఎందుకు సీఎంను అడగలేదు? 50 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వలే. నిరుద్యోగ భ్రుతి ఇవ్వలే. ఎందుకు నిలదీయలేదు? దళిత బంధు, బీసీ బంధు పథకం ఎందుకు ఇవ్వలేదు.. దళిత బంధు పథకంలో 30 శాతం కమీషన్ ను ఎమ్మెల్యేలే తీసుకుంటున్నారని కేసీఆరే స్వయంగా చెప్పిండు కదా.. అయినా ఎందుకు టిక్కెట్ ఎందుకు ఇచ్చారు? ఎందుకంటే అందులో కేసీఆర్ కు వాటా పంపిస్తున్నారు. పేదలందరికీ రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తోంది మోదీ ప్రభుత్వమే? మరో ఐదేళ్లపాటు ఉచితంగా రేషన్ బియ్యం ఇవ్వబోతున్నారు. అంతేగాదు.. బీజేపీ అధికారంలోకి వస్తే వరికి కనీస మద్దతు క్వింటాలుకు రూ. 3100 ఇస్తాం.

ఆరేపల్లి మోహన్ పక్కా లోకల్. అందరికీ అందుబాటు లో ఉండే వ్యక్తి. నిజాయితీపరుడు. వారిద్దరూ నాన్ లోకల్. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎట్లాంటోడో సీసీ కెమెరాలు చూస్తే తెలుస్తది? కేసీఆర్ వన్నీ అబద్దాలే.. మోటార్లకు మీటర్లు పెట్టాలనుకున్నది కేసీఆరే. మేం వార్నింగ్ ఇస్తే వెనుకడుగు వేశారు.. మళ్లీ గెలిస్తే మోటార్లకు మీటర్లు పెట్టే ప్రమాదం?ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్ ఇచ్చే 6 గ్యారంటీలకు విలువ లేదు. ఢిల్లీలో, గల్లీలో అధికారం లేని కాంగ్రెస్ ఇచ్చే గ్యారంటీలకు గ్యారంటీ ఏమిటి? రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తే ఏటా 4 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం.

చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి బరిలో ఉన్నారు. మహేశ్వరంలో ఈసారి కాషాయ జెండా ఎగురవేసేందుకు బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ విజయం ఖాయమంటున్నారు మహేశ్వరం నియోజకవర్గ ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి. కేసీఆర్.. పక్కాగా హ్యాట్రిక్ సీఎంగా రికార్డ్ సృష్టిస్తారని జోస్యం చెప్పారామె. ప్రచారంలో తనకు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారన్నారు సబితా ఇంద్రారెడ్డి. తొమ్మిదిన్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి.. తెలంగాణకు సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష అని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమంటున్నారు బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గానికి సబితా ఇంద్రారెడ్డి చేసిందేమీ లేదంటున్నారు బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్. పార్టీ మారి మంత్రి అయ్యారని.. కోట్ల విలువ చేసే భూములను కబ్జా చేశారని ఆరోపించారు. ఈసారి సబితా ఇంద్రారెడ్డిని ఓడించేందుకు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బంగారు తెలంగాణలోని బజార్లలో మురుగునీరు ఏరులై పారుతోందని విమర్శించారు. తాను లోకల్.. స్థానిక ప్రజల సమస్యలేంటో తనకు తెలుసని.. ఈసారి మహేశ్వరం నియోజకవర్గ గడ్డపై కాషాయ జెండా ఎగురుతుందని అందెల శ్రీరాములు యాదవ్ ఫుల్ కాన్ఫిడెంట్‌గా చెప్తున్నారు.తెలంగాణలో బీఆర్ఎస్‌ను ఓడించి.. కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు హస్తం పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరంలో సబిత వద్దు.. కాంగ్రెస్ ముద్దు అన్న ఉద్యమం జరుగుతోందన్నారు. సబిత కాంగ్రెస్‌ను మోసం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో మహేశ్వరం నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఎప్పటి నుంచో తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నానని.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించానని గుర్తుచేశారు. మహేశ్వరంలో కాంగ్రెస్‌కు బీజేపీ మధ్యే పోటీ అని తేల్చి చెప్పారాయన.మూడు పార్టీల నుంచి ముగ్గురు బలమైన అభ్యర్థులు బరిలో ఉండటంతో అందరి చూపు ఇప్పుడు మహేశ్వరం నియోజకవర్గం వైపే ఉంది. త్రిముఖ పోటీలో ఎవరికి వారే ప్రచారంతో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. కచ్చితంగా తామే గెలుస్తామనే ధీమాతో ఎవరికి వారు "నీకు నాకు సై" అంటున్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక పరిస్థితే

- బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి...
- లింగాల దారారం లో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం..



యదార్థవాది, నాగర్ కర్నూల్, 21 నవంబరు : కాంగ్రెస్ నమ్మితే కర్ణాటక పరిస్థితే. కర్ణాటక పరిస్థితే వస్తుందని లింగాల మండల మాజీ జెడ్పీటీసీ మకాం తిరుపతయ్య, జిల్లా బి అర్ ఎస్ నాయకులు కే టీ తిరుపతయ్య అన్నారు.మంగళవారం లింగాల మండల పరిధిలోని దారారం లో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం గా చేపట్టారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇస్తుంటే, కాంగ్రెస్ పార్టీ 3 గంటలు కరెంట్ రైతులకు సరిపోతుందని అన్నడం పై ప్రశ్నించారు. తెలంగాణా రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ఏంతో పోరాటం చేసి తెలంగాణా రాష్ట్ర సాధించుకున్న అనంతరం మహబూబ్నగర్ జిల్లాలో కలిసి ఉన్నా నాగర్ కర్నూల్ ను సపరేటు చేసి జిల్లా ఏర్పాటు కు కృషి చేశారని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు రైతులకు అదిస్తున్న ఘనత సీఎం కెసిఆర్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మరదని ప్రజలకూ పిలుపునిచరూ. ఎడారిలా ఉన్నా అచ్చంపేట ను అభివృద్ధి పథం లో ముందుకు తిస్కొచిన మన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అని గుర్తు చేశారు.కళ్యాణలక్ష్మి పథకం తెలంగాణ రాష్ట్రం లోని నిరుపేద (దళిత, గిరిజన, బీసీ, ఓబీసీ కులాలకు చెందిన) యువతుల వివాహాల కోసం రూ. 1,00,116 చొప్పున ఆర్థిక సాయం అందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014, అక్టోబర్ 2న ప్రవేశపెట్టిన పథకం. అందరికి వర్తించేలా చేశారు. రైతు బంధు 10 వేల నుంచి 16 వేల కు పెచుతున్నట్లు తెలిపారు. రైతు బీమా 5 లక్షలు, అమ్మ ఒడి పథకం ద్వారా ఆసుపత్రిలో ప్రసవం జరుగుతే 15 వేల తో పాటు కేసిఆర్ కిట్టు అందజేయడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు. పెన్షన్ 2016 నుంచి 5016 లకు పెంచేందుకు బీ ఆర్ ఎస్ మేనిఫెస్టో లో పెట్టారని. ప్రతి ఒక్కరు కూడా బీ ఆర్ ఎస్ కార్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, సర్పంచ్ ఎల్ కవిత శ్రీను నాయక్.,శ్రీను.యది రెడ్డి. జైపాల్ రెడ్డి.విజేయం శ్రీను. నాగయ్య. బ్రిష్ యూత్ లీడర్స్ తది తరులు ఉన్నారు.

# జారే నిర్లక్ష్యం చేస్తున్నాడని టీడీపీ నేతల అలక

### నేడు ముఖ్య నేతల సమావేశం..

యదార్థవాది, అశ్వారావుపేట - 21, నవంబర్ : కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ కు విజయ అవకాషాలు ఎంతో కొంత ఉన్నప్పటికీ అతని నిర్లక్ష్యం నష్టం చేసేలా ఉందని తెలుస్తుంది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్గీయల తోపాటు నియోజకవర్గ టీడీపీ నాయకులు జారే పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ప్రచారం చేద్దామన్న జారే నుంచి సరియైన స్పందన కనిపించడం లేదని విమర్శలొస్తున్నాయి. కాంగ్రెస్ కు టీడీపీ మద్దత్తు ఇస్తున్న సంగతి తెలిసిందే. టీడీపీ అసంతృప్తి నేతలు బుధవారం సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. కాగా మొదటి నుంచి కాంగ్రెస్ లో ఉంటూ పార్టీని కాపాడుకుంటూ వస్తున్న కొందరు నాయకులు, కార్యకర్తల్లోను ఇప్పటికే అసంతృప్తి రాజకుంది. మండలాల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వకుండా కేవలం కాంగ్రెస్ లో ఇటీవలే చేరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయలకే ప్రాధాన్యం లభిస్తుందని విమర్శలు నెల రోజులుగా వస్తున్నాయి. ఇప్పటికే అనేక మంది ఇష్టం లేకున్నా కాంగ్రెస్ వదిలి బిఆర్ ఎస్ లో చేరారు. ఈ పార్టీ అభ్యర్థి మేచ్చా నాగేశ్వరరావు కు నియోజకవర్గంలో ఈ విధంగా కూడా కొంత బలం పెరిగినట్లయింది.

ఇప్పుడు తాజాగా టీడీపీ నాయకులు, కార్యకర్తల్లొ జారే పై కోపంగా వున్నారని తెలిసింది. పోలింగ్ సమిపిస్తున్న వేళ ఇంటి పోరును సర్దుకోకుంటే కాంగ్రెస్ అభ్యర్థి మూల్యం చెల్లించు కొక తప్పదనిపిస్తుంది. ఈ నియోజకవర్గ పరిస్థితులను మాజీ మంత్రి తుమ్మల తోపాటు, మాజీ ఎంపీ పొంగులేటి సత్వరం కలగ చేసుకొని అసంతృప్తి జ్వాలాలు ఇంకా పెరగ కుండా ఆపాల్సిన పరిస్థితులు స్పష్టంగా దర్శనమిస్తున్నాయి.

# వనమాను గెలిపించుకుందాం..



### ఇంటింటి ప్రచారం

యదార్థవాది, కొత్తగూడెం టౌన్ - 21, నవంబర్ : బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నేతలు అన్నారు. ఈ మేరకు మంగళవారం వనమా విజయాన్ని కాంక్షిస్తూ చుంచుపల్లి మండలం రాంపురం గ్రామపంచాయతీలో గడపగడపకు వెళ్లి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. బిఆర్ ఎస్ తోనే ప్రజలందరికి సంక్షేమ పథకాలు సాధ్యమని నాయకులు చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చరిత్ర కేక్కుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పెనగడప గ్రామపంచాయతీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే హమీద్, చుంచుపల్లి మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్, ముగితే కరుణాకర్, రాంపురం సర్పంచ్, వెంకటమ్మ, మాజీ ఎంపిటిసి కట్ట నరసింహారావు, పులిచర్ల చెన్నారావు, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు తాపేళ్ళ దుర్గారావు, చుంచుపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది, పెద్దపల్లి, 21 నవంబరు : బీఆర్ఎస్ పార్టీతోనే యాదవుల సంక్షేమం జరిగిందని ఓదెల దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాంసం ఉత్పత్తులను పెంచాలని యాదవులకు గొర్రెల పంపిణీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిందని గుర్తు చేశారు. యాదవులకు 75 శాతం మందికి గొర్రెలు పంపిణీ చేశారని, ఎన్నికల అనంతరం మిగిలిన 25శాతం మందికి గొర్రెలు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. రాజకీయంగా రాష్ట్రంలో 5గురికి బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్లు కేటాయించి సామాజిక న్యాయం చేసిందన్నారు. రైతు బంధు పథకం ద్వారా యాదవులకు మేలు జరిగిందని అన్నారు. జిల్లా కేంద్రంలో యాదవ ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి స్థలం కేటాయించిన బీ ఆర్ ఎస్ పార్టీకి అండగా ఉండాలని యాదవులకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో యాదవ నాయకులు ఆవుల కిషన్ యాదవ్, అర్కుటీ రామస్వామి యాదవ్, పాలేటి కొమురయ్య యాదవ్, సలేంద్ర రాములు యాదవ్, నర్ల అంజయ్య యాదవ్, పెగడ శ్రీనివాస్ యాదవ్, బత్తుల లింగయ్య యాదవ్, పోలు రాజయ్య యాదవ్, సలేంద్ర కొమురయ్య యాదవ్, అట్ల సాగర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు నకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



యదార్థవాది, కమాన్ పూర్, 21 నవంబరు : కాంగ్రెస్ పార్టీ గెలుపు నకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంథని ఎమ్మెల్యే దుద్దెల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు రామగిరి మండలంలోని పన్నూరు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కట్కం సతీష్ శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని నియోజకవర్గం లో అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పన్నూరు ఎంపీటీసీ మహేష్ రామగిరి మండల ప్రచార కమిటీ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లె రామ్మూర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ రామగిరి సోషల్ మీడియా కన్వీనర్ సిద్ధమురళీకృష్ణ వకీల్ పల్లి కొమురయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షపాతి వినయ్ భాస్కర్

### కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్



యదార్థవాది, హన్మకొండ, 21 నవంబర్: కార్మికుల పక్షపాతి దాస్యం వినయ్ భాస్కర్ అని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. కాజీపేటలోని ఎలక్ట్రికల్ లోకో షెడ్‌లో గురువారం స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగ్, సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఓటర్లకు కరపత్రాలను అందించి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కార్మికుల కోసం కార్మిక మాసోత్సవం, కార్మికులకు బీమా, సంఘాలు ఏర్పాటు చేసి, కార్మిక భవనానికి, స్థలం, నిధులు సాధించిన ఘనత దాస్యం వినయ్ భాస్కర్ కే దక్కుతుందని అన్నారు. ఆటో కార్మికులకు అండగా నిలిచిన నేత అని, అడ్డా కూలీల నుంచి, వీధి చిరు వ్యాపారుల వరకు అందరికి సాయం చేసిన నాయకుడు వినయన్న అని తెలిపారు. కార్మికుల పిల్లలకు చదువుల్లో, ఉద్యోగాల్లో ఆర్థిక సాయం అందించిన నేత వినయ్ భాస్కర్ అని కొనియాడారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, ప్రజలకు సంక్షేమ పథకాలను నిరంతరం అందేలా చూసిన ప్రజానాయకుడు వినయ్ భాస్కరని వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో వినయ్ భాస్కర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ దశరథం, డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనుక రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిరిమల్లె దశరథం, మరియాల కృష్ణ, గబ్బెట శ్రీనివాస్తం, వేణు, మైలారం శంకర్, నరేష్, రవి, భద్రయ్య, శ్రీకాంత్, మతిన్, ప్రవీణ్, రాబర్ట్, సునంద్, రాజేష్, లక్ష్మణ్, శ్రీకాంత్, సాంబయ్య, రాజ్ కుమార్ మరియు రిటైర్డ్ కార్మికులు సదానందం, జానీ రవీందర్, రిటైర్డ్ రైల్వే కార్మికులు సిహెచ్ కొమ్మాలు, సంగమయ్య, వెంకటేశ్వర్లు, లింగమూర్తి, ఎస్ఆర్వి రావు, తదితరులు పాల్గొన్నారు.

కాన్ఫ్లిక్ట్స్" సెషన్‌లో పాల్గొన్న ఆయన సైబర్ దాడులకు సంబంధించిన కీలక విషయాలు వెల్లడించారు. సైబర్ దాడుల విషయంలో అధికారికంగా వెలుగులోకొచ్చిన చెల్లింపులే రూ.12,826 కోట్లు అని, అనధికారిర చెల్లింపులు కూడా వేల కోట్లలోనే ఉంటాయని నాయర్ చెప్పారు. గడిచిన ఆరు నెలల్లోనే ఇండియన్ సైబర్ స్పేస్ వారానికి సగటున 2,126 సార్లు సైబర్ దాడులను చూసిందన్నారు. గ్లోబల్ యావరేజ్ వారానికి చూసుకుంటే 1,108 సార్లే అని వివరించారు. దీంతో పోల్చుకుంటే ఇండియాలో సైబర్ దాడులు చాలా ఎక్కువ అని తెలిపారు. సైబర్ స్పేస్లో ఈ తరహా దాడులు నియంత్రించడానికి ప్రపంచ దేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. యునైటెడ్ నేషన్స్, రీజినల్ ఫోరమ్లో సైబర్ దాడులు కట్టడి చేసే ప్రోగ్రామ్స్ ఉన్నాయని నాయర్ చెప్పారు. ఇక్కడ సైబర్ దాడుల సమస్యకు అన్ని దేశాలు కలిసికట్టుగా పరిష్కారం వెతుకుతున్నాయని వివరించారు. యూఎన్ గ్రూప్ ఆఫ్ గవర్నమెంటల్ ఎక్స్పర్ట్స్ సైబర్ స్పేస్లో కీలక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదన్నారు. 2021ఈ గ్రూప్.. ఇంటర్నేషనల్ సైబర్ సెక్యూరిటీ డెవలప్మెంట్కు ఉపయోగపడే ఎన్నో రికమండేషన్లను అందించిందని తెలిపారు. ఇవి సైబర్ సెక్యూరిటీ నిబంధనలను బలోపేతం చేస్తాయన్నారు.

## ఎన్నికల్లో నోట్ల కట్టల ప్రవాహం

**యదార్థవాది, హైదరాబాద్, 21 నవంబరు :** ఎన్నికలంటే డబ్బులు, మద్యం, గిఫ్ట్లు, ఆభరణలు, ఉచితాలు.. ప్రజలను తమవైపునకు తిప్పుకునేందుకు ఎన్నో ఎత్తుగడులు వేస్తుంటాయి పార్టీలు. ఓటర్లను మభ్యపెట్టేందుకు, ఓట్లు దండుకునేందుకు డబ్బులను ఎరగా వేస్తుంటాయి. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఇవి సర్వసాధారణం ఐపోయాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల వేళ భారీగా నగదు బయటపడుతోంది. పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తుండగా.. రోజు కోట్ల రూపాయలు విలువ చేసే మద్యం, ఆభరణలు సీజ్ అవుతున్నాయి. ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉండగా.. తెలంగాణలో ఇది చాలా ఎక్కువగా ఉంది. ఎన్నికల వేళ ఎంత సొత్తు సీజ్ అయ్యిందో కేంద్ర ఎన్నికల సంఘం ఓ డేటాను రిలీజ్ చేసింది. ఎన్నికలు జరుగుతున్న 5 రాష్ట్రాల్లో భారీగా సొత్తు సీజ్ అవ్వగా.. ఇప్పటివరకూ 5 రాష్ట్రాల్లో రూ.1760 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు. 2018 ఎన్నికలతో పోలిస్తే ఇది ఏడు రెట్లు ఎక్కువ. అత్యధికంగా తెలంగాణలోనే రూ.225.25 కోట్ల నగదును సీజ్ చేశారు. ఈ లిస్ట్‌లో రెండో స్థానంలో రాజస్థాన్ ఉంది. ఈ ఎడారి రాష్ట్రంలో రూ. 93.17 కోట్ల నగదును పట్టుకున్నారు. మధ్యప్రదేశ్‌లో రూ.33.72 కోట్లు, చత్తీస్‌గఢ్‌లో రూ.20.77 కోట్లు సీజ్ చేశారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు 228 మంది అబ్జర్వర్లను పంపింది ఈసీ. ఈసారి కమిషన్ పర్యవేక్షణలో సాంకేతికతను కూడా ఉపయోగించుకుంది. ఎన్నికల వ్యయ మానిటరింగ్ సిస్టమ్ (ఇఖొూ) ద్వారా ప్రక్రియ ఈజీ అయ్యింది. ఎన్నికల వ్యయ పర్యవేక్షణ ప్రక్రియలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు పాల్గొన్నాయి. ఇది రియల్ టైమ్ రిపోర్టింగ్‌ను సులభతరం చేసింది. అంటే సమాచారాన్ని సేకరించడంలో సమయాన్ని ఆదా చేసింది. వివిధ ఏజెన్సీల నుంచి అందిన నివేదికలను కంపైల్ చేశారు. కమిషన్ చీఫ్ సెక్రటరీలు, డీజీపీలు, ఎక్సైజ్‌లతో కూడా సమీక్షలు నిర్వహించింది ఈసీ. ఇటు అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలోనే నగదు ఎక్కువగా జప్తు అవుతోంది. లిక్కర్ సీజ్‌లో కూడా తెలంగాణ టాప్‌లో ఉంది. మధ్యప్రదేశ్‌లో రూ.69.85 కోట్ల విలువ చేసే మద్యం సీజ్ అవ్వగా.. ఇటు తెలంగాణలో 86.82 కోట్ల లిక్కర్‌ను సీజ్ చేశారు. ఇక డ్రగ్స్ సీజ్‌లో కూడా తెలంగాణనే టాప్‌లో ఉంది. ఇక్కడ ఏకంగా రూ.103 కోట్ల విలువ చేసే మాదకద్రవ్యాలను సీజ్ చేశారు.

## మైనంపల్లి ఆస్తులపై ఈసీ ఆరా

**యదార్థవాది, హైదరాబాద్, 21 నవంబరు :** మల్కాజిగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు, మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌కు చిక్కులు తప్పవా..? విలాసవంతమైన కార్లతో వారు చేసే హంగామానే.. వారికి ఇబ్బందులు తెచ్చిపెట్టనుందా? ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తులు? బయట కనిపిస్తున్న విలాసాలకు పొంతన లేదని ఐటీ, ఈసీకి అందుతున్న ఫిర్యాదులతో వారిపై చర్యలు తప్పవా? అంటే అవుననే సమాధానం ఇస్తున్నాయి జరుగుతున్న పరిణామాలు. మైనంపల్లి హనుమంతరావు ఫ్యామిలీపై వరుస ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారంటూ వీరిపై ఐటీ, ఈసీకి ఫిర్యాదులు అందుతున్నాయి. ఇందే అంశంపై న్యాయవాది రాములు లోకాయుక్త, ఈసీ, ఐటీ అధికారులకు ఫిర్యాదులు చేశారు. మైనంపల్లి హనుమంతరావు అధికార దుర్వినియోగం, అవినీతికి పాల్పడ్డాడని లోకాయుక్తలో పిర్యాదు చేశారు న్యాయవాది రామారావు. మైనంపల్లి హనుమంత్ రావు, మైనంపల్లి వాణి, మైనంపల్లి రోహిత్‌ల పేర్లను తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మైనంపల్లి హనుమంతరావు అధికార దుర్వినియోగానికి పాల్పడి కోట్ల రూపాయల అవినీతి సొమ్ము కూడపెట్టారని ఆరోపించారు. ఆయన కుటుంబ సభ్యులకు కోట్ల రూపాయల విదేశీ కార్లు, అరబ్ గుర్రాలు, ఖరీదైన విలాస వస్తువులను బహుమతులుగా ఇచ్చాడని ఆరోపించారు న్యాయవాది. 2017 ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తి విలువ రూ. 3.50 కోట్లుగా, మైనంపల్లి వాణి ఆస్తి సుమారు రూ. 50 లక్షలుగా చూపించాడని.. కానీ వారు వినియోగించే విలసవంతమైన కార్ల విలువే రూ. 20 కోట్లుకు పైగా ఉంటుందని అన్నారు. 18 విదేశీ కార్లను అవినీతి సొమ్ముతో కొనుగోలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేవలం కార్లే కాదు, కోట్ల రూపాయల విలువ చేసే అరబ్ గుర్రాలు, విదేశీ పెంపుడు కుక్కలు, సొంత విమానాలు, విలాస వస్తువులు మైనంపల్లి రోహిత్ స్వంతం అని పేర్కొన్నారు. ఇక ఎలాంటి ప్రాక్టీస్ చెయ్యకుండానే రోహిత్ రెడ్డి 2020లో డాక్టర్ పట్టా పొందారని ఆరోపించారు న్యాయవాది రామారావు. ప్రజా ప్రతినిధి అయిన మైనంపల్లి హనుమంతరావు కుటుంబానికి చెందిన వేల కోట్ల ఆస్తులపై విచారణ చేపట్టాలని, ఆ దిశగా ఆదేశాలివ్వాలంటూ లోకాయుక్తాను కోరారు న్యాయవాది రామారావు. రోహిత్ తన తల్లి వాణితో కలిసి శివశక్తి రియల్టర్స్ ఎల్‌ఎల్‌పి ని 2021లో కేవలం రూ. 2 లక్షల పెట్టుబడితో స్థాపించారని, ఇంత తక్కువ పెట్టుబడితో వేల శాతం లాభాలు ఎలా గడించారని సందేహం వ్యక్తం చేశారు న్యాయవాది. మైనంపల్లి ఆస్తులపై సీనియర్ న్యాయవాది ఇమ్మానేని రామారావు ఫిర్యాదుతో తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి రంగంలోకి దిగారు. మైనంపల్లి ప్రమాణ పత్రాలపై వివరణ కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నివేదిక కోరారు. ఈమేరకు అధికారిక మెమో జారీ చేశారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి. ఫిర్యాదులో పేర్కొన్న ఆధారాలను నిర్ధారణ చేసి నివేదిక సమర్పించాల్సిందిగా రిటర్నింగ్ ఆఫీసర్‌ను ఆదేశించారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి.

టీమ్ కప్పు అందుకునే చిట్టచివరి మెట్టుపై పట్టు తప్పి పడిపోయింది. వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఆసీస్ చేతిలో భారత్ ఓడింది. విరాట్ కోహ్లి 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డును అందుకున్నాడు. ఆట పరంగా మన దేశానికి ఇది గుండె కోతే అయినా, భారత ఆర్థిక వ్యవస్థకు మాత్రం చాలా ప్రయోజనాలు అందాయి. బాః ఎకనామిక్స్ రిపోర్ట్ ప్రకారం, మన దేశంలోని చాలా రంగాల్లో ఐసీసీ టోర్నీ దీపావళి వెలుగులు నింపింది. ఈ ఈవెంట్ కోసం ప్రపంచం నలుమూలల నుంచి క్రికెట్ జట్లు, అభిమానులు తరలి వచ్చారు. దీనివల్ల విమాన యానం, రవాణా రంగాలకు బాగా డబ్బులు వచ్చాయి. హోటళ్లు, ఫుడ్ ఇండస్ట్రీ, డెలివరీ సర్వీసులతో కూడిన హాస్పిటాలిటీ సెక్టార్ కూడా లాభపడింది. ఫుడ్ తింటూ ప్రపంచ కప్ మ్యాచ్‌లను ఆస్వాదించేందుకు, అభిమానులు చిరుతిళ్లు, కూల్‌డ్రింక్స్‌ను ఎక్కువగా కొన్నారు. వరల్డ్ కప్ క్రికెట్ టోర్నీలో, మొత్తం టిక్కెట్ల అమ్మకాలు రూ. 1,600-2,200 కోట్ల వరకు ఉంటాయని బాః రిపోర్ట్‌లో ఉంది. టోర్నమెంట్‌లోని అన్ని మ్యాచ్‌ల్లో మొత్తం వీక్షకుల సంఖ్య టీవీ, జాు ప్లాట్‌ఫామ్స్ కలిపి గణనీయంగా పెరిగింది. గత వరల్డ్ కప్‌లోని వ్యూయర్‌షిప్ కంటే చాలా ఎక్కువగా ఉంటుందని అంచనా టూరిస్టులు వచ్చారని ఊహించినా... ఇండియాలో వాళ్ల షాపింగ్, హోటల్, ఆహారం, ప్రయాణాల కోసం రూ.450-600 కోట్లు ఖర్చు చేసి ఉండవచ్చు. మ్యాచ్‌లు చూడడానికి ఇండియా అభిమానులు చేసిన ప్రయాణాలు, వాహనాల కోసం ఇంధనం, హోటళ్లలో బస, ఫుడ్ వంటి వాటి కోసం రూ.300-500 కోట్లు ఖర్చు చేసి ఉండొచ్చని అంచనా. ఇక, రెస్టారెంట్లు, కేఫ్‌లకు వెళ్లి మ్యాచ్‌లు చూసిన వాళ్లు అక్కడే తిన్నారు, తాగారు. ఇళ్లలోనే ఉండి మ్యాచ్‌లు చూసినవాళ్లు వివిధ యాప్‌ల ద్వారా ఫుడ్ ఆర్డర్లు పెట్టారు. ఇలా.. ఈవెంట్ మొత్తం టైమ్‌లో రూ. 4,000-5,000 కోట్లు ఖర్చు చేసి ఉండవచ్చు. ఈ లెక్కలన్నీ కలిపితే, ప్రపంచ కప్ మ్యాచ్‌ల కోసం ప్రజలు చేసిన మొత్తం వ్యయం రూ. 18,000-22,000 కోట్ల రేంజ్‌లో ఉంటుందని బాః భావిస్తోంది. ఈ మొత్తం, మన దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ఇది మాత్రమే కాదు.. అమ్మకాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ డెలివరీపై ద్వారా భారత ఆర్థిక వ్యవస్థలోకి పన్ను వసూళ్లు పెరుగుతాయి. వివిధ రంగాల నుంచి వచ్చే జీఎస్టీ మొత్తాలతో కేంద్ర ప్రభుత్వ ఖజానా మరింతగా నిండుతుంది. అయితే, ఇవన్నీ అంచనాలు మాత్రమే. ఖచ్చితమైన లెక్కలు అతి త్వరలోనే తెలిసే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ వారి కల్లబొల్లి మాటలను నమ్మవద్దు



**యదార్థవాది, కొడంగల్, 21 నవంబరు :** మద్దూరు మండలం నందిపాడు, లక్కయ్యపల్లి మాలలో రాష్ట్ర మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయన కు మహిళలు, రైతులు, యువకులు ఆట పాటలతో స్వాగతం పలికారు. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం ఎన్నికల అప్పుడు వచ్చి మభ్యపెడుతున్న కాంగ్రెస్ వారి కల్లబొల్లి మాటలను నమ్మవద్దు. 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలా మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలా ప్రజలు ఆలోచించుకోవాలి. రోజు మీ, మీ ఇంటి ముందు ఉండే నరేందర్ రెడ్డి కావాలా గాలి మోటర్ లో తిరిగి 10 ఏళ్లకు పది సార్లు కోడంగల్ మోహం చూడని రేవంత్ రెడ్డి కావాలా ఆలోచించుకోవాలనిఅన్నారు. అభివృద్ధి చేసే టిఆర్ఎస్ పార్టీ కావాలా బెదిరించి దాడులు చేసి పైసలతో కొంటాం అంటున్న కాంగ్రెస్ కావాలా ప్రజలు ఆలోచించాలి. ఈనెల 22న కోసిల్‌లో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా దీవెనసభ ను పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని అన్నారు.

## కిరణ్ రెడ్డి... మళ్లీ గాయబ్

**యదార్థవాది, తిరుపతి, 21 నవంబరు :** మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ ఎన్నికల సమయంలో మళ్లీ కనిపించకుండా పోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా పనిచేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. ఆయనను తెలంగాణ ఎన్నికల కోసమే పార్టీలోకి తీసుకున్నారని ప్రచారం జరిగింది. తెలంగాణ బీజేపీ పార్టీ కార్యాలయంలో కూడా ఆయన కనిపించారు. సీమాంధ్ర ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆయన ఉపయోగపడతారని కమలం పార్టీ అంచనా వేసి మరి అక్కున చేర్చుకుంది. ఆయన వల్ల కొన్ని ఓట్లు అయినా రాకపోతాయా? అని భావించి మరీ కిరణ్ కుమార్ రెడ్డికి కండువా కప్పేసింది. ప్రధాని మోదీ వచ్చినప్పుడు కూడా ఆయన స్వాగతం పలుకుతూ ఎయిర్‌పోర్టులో కనిపించారు. ఇక కాంగ్రెస్ లో కొన్నేళ్లు పాటు ఉన్నా సైలెంట్ గా ఉన్న కిరణ? కుమార్ రెడ్డి బీజేపీలో చేరిన తర్వాత యాక్టివ్ అవుతారని భావించారు. అయితే ఆయన ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేయడంతో ఇటు తెలంగాణకు, అటు ఆంధ్రప్రదేశ్ లో జరిగే ఎన్నికలకు బాగా పనికొస్తాడని, పనిమంతుడని నమ్మి పార్టీలో చేర్చుకున్నారు. పైగా మాజీ ముఖ్యమంత్రి అన్న ట్యాగ్ మెడకు వేలాడుదీసుకుని తిరుగుతుండటం కూడా ఆయనకు ప్లస్ పాయింట్ అయింది. ఆయన పార్టీలో చేరితే రెడ్డి సామాజికవర్గం ఓటర్లు కమలం వైపు చూస్తారని భావించారు. కానీ కిరణ్ కుమార్ రెడ్డి వల్ల తెలంగాణలో లాభం కంటే నష్టమే ఎక్కువ అని గ్రహించినట్లుంది. అందుకే ఆయనను ఈ ఎన్నికలకు దూరం పెట్టింది.గత కొద్ది రోజులుగా ఆయన తెలంగాణలో కనిపించడం మానేశారు. పోనీ తెలంగాణలో ఆయనపై వ్యతిరేకత ఉంది కదా? అనుకుంటే... ఏపీ బీజేపీలోనైనా యాక్టివ్ గా ఉండాలి కదా? మరి అక్కడ కూడా కనిపించడం మానేశారు. ఆయన అప్పుడెప్పుడో ఏపీకి వచ్చి ఒక మీడియా సమావేశం పెట్టి కనిపించి వెళ్లిపోయారు. తర్వాత బీజేపీ అధ్యక్షురాలు పురంద్రీశ్వరి బాధ్యతలను చేపట్టే సమయంలో ఒక లుక్ వేసి వెళ్లిపోయారు. ఇక అంతే ఆయన అడ్రస్ లేదు. హైదరాబాద్ లోనే ఉంటున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇక్కడా, అక్కాడ కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఆయనను అసలు పార్టీలోకి ఎందుకు తీసుకున్నట్లు అన్న చర్చ మొదలయింది. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణలో పార్టీ కార్యాలయానికి రాగానే విజయశాంతి గుర్రుగా చూశారు. సమైక్యవాది మన పార్టీలోకి రావడమేంటని జాతీయ పార్టీ మహిళ నేత కస్సుమన్నారు. ఆమె వేదికపైకి ఎక్కకుండానే వెళ్లారు. తెలంగాణ ద్రోహులను పార్టీలోకి తీసుకున్నందుకు తాను వేదికపైకి వెళ్లలేదని కూడా విజయశాంతి చెప్పారు. అలా తెలంగాణలో ఆయన రాక లాభం కాకుండా నష్టమే తెచ్చింది. పోనీ సమైక్యాంధ్ర కోసం పోరాడిన ఏపీలోనైనా ఆయన కాలు కదుపుతారునుకుంటే అది కమలనాథులకు అత్యాశే మిగిలింది. కదలడు.. వదలడు... అన్న తరహాలో ఆయన ఏ పార్టీలో ఉన్నా వ్యవహరిస్తుండటంతో రాజకీయంగా వ్యక్తిగతంగా నష్టపోతురన్నారు.

## 24 నుంచి యువగళం

**యదార్థవాది, రాజమండ్రి, 21 నవంబరు :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ను పున:ప్రారంభానికి ముహూర్తం ఖరారయినట్లు సమాచారం. నవంబర్ 24 నుంచి లోకేష్ పాదయాత్ర పున:ప్రారంభించనున్నట్లు టీడీపీ నాయకులు చెబుతున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో తన తండ్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో లోకేష్ పాదయాత్రను నిలిపివేశారు. కోనసీమ జిల్లా రాజోలు మండలంలో ఈ పాదయాత్ర ఆగింది. తిరిగి అక్కడి నుంచే 24వ తేదీ పాదయాత్రను ప్రారంభిస్తారని తెలుస్తోంది. అయితే ముందుగా అనుకున్న దాని ప్రకారం ఈ యాత్ర ఇచ్ఛాపురం వరకు వెళ్లాల్సి ఉంది. అయితే పాదయాత్రలో మార్పులు చేసినట్లు సమాచారం. ఇచ్ఛాపురం బదులు విశాఖలోనే పాదయాత్ర ముగించే ఆలోచనలో ఉన్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. గతంలో చంద్రబాబు తన 'వస్తున్నా మీకోసం పాదయాత్ర'ను విశాఖలోనే ముగించారు. ఇదే సెంట్‌మెంట్‌తో లోకేశ్ కూడా విశాఖలోనే ముగించాలని అనుకుంటున్నారు. అదే ఖరారైతే ఆయన పాదయాత్ర పది, 12 రోజులు మాత్రమే కొనసాగే అవకాశం ఉంది. రానున్న ఎన్నికల కోసం పార్టీని సన్నద్ధం చేయాల్సిన బాధ్యత లోకేష్‌పై ఉండడంతో ఆయన తన పాదయాత్రను కుదించుకునే యోజనలో



ఉన్నారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. చంద్రబాబుపై సీఐడీ పోలీసులు మోపిన కేసులకు సంబంధించి, సుప్రీంకోర్టులో మంగళవారం తీర్పు వెలువడ వచ్చని టీడీపీ వర్గాలు ఆశిస్తున్నాయి. ఒక వేళ తీర్పు మరికొద్ది రోజులు జాప్యమైనా లోకేశ్ పాదయాత్ర 24నే ప్రారంభం అవుతుందని, ఇందులో మార్పేమీ ఉండబోదని టీడీపీకి చెందిన ముఖ్యనేత ఒకరు తెలిపారు. ఈ మేరకు పాదయాత్రకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నట్లు వెల్లడించారు. అయితే లోకేష్ పాదయాత్ర తిరిగి ప్రారంభమయ్య అంశంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉందినారా లోకేష్ యువగళం పాదయాత్రను ఈ ఏడాది జనవరిలో తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. ఆ తర్వాత రాయలసీమలో పూర్తి చేసుకుని.. కోస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు వరకు కొనసాగింది. ఆ సమయంలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యారు. ఆ తర్వాత దాదాపు 50 రోజులకు పైగా జైల్లో ఉండాల్సి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో లోకేష్ పాదయాత్ర కోనసీమ జిల్లా రాజోలు మండలంలో ఆగింది. దీంతో లోకేష్ రాజమహేంద్రవరం, ఢిల్లీకి పరిమితం అయ్యారు. ఆ తర్వాత పాదయాత్ర ప్రారంభించాలని భావించినా వాయిదా వేసుకున్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇప్పటివరకు మొత్తం 2852.4 కిలోమీటర్ల దూరం నడిచారు. 208వ రోజు పొదలాడ, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం, కోనసీమ జిల్లా వద్ద పాదయాత్ర ఆగి పోయింది. చంద్రబాబు అరెస్ట్‌తో ఆగిపోయిన పాదయాత్రను తిరిగి ప్రారంభించాలని లోకేస్ నిర్ణయించారు. అయితే ముందుగా అనుకున్న ఇచ్ఛాపురం వరకు కాకుండా విశాఖలోనే పాదయాత్రను ముగించే ఆలోచనలో ఉన్నారు. ఎన్నికలకు ఎంతో సమయం లేకపోవడంతో నారా లోకేష్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. విశాఖలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి అక్కడితో పాదయాత్ర ముగించాలని నారా లోకేష్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.



**యదార్థవాది, కాకినాడ, 21 నవంబరు :** సముద్రంలో మత్స్యకారులు ఇద్దరు గల్లంతుఅయ్యారు. మత్స్యకారుల దినోత్సవం రోజునే ఇద్దరు మత్స్యకారులు గల్లంతు కావడం దురదృష్టకరంగా భావిస్తున్నారు. సూర్యాపేటకు చెందిన గరికెన సత్తిరాజు (56), దుమ్ములపేటకు చెందిన మైలపల్లి కృప దాసు (35). సోమవారం సాయంత్రం వాతావరణం బాగుందని ఐదుగురు చేపల వేటకు సముద్రంలోకి పోయారు. ఒక్కసారిగా పెను గాలులు వీచడంతో వారి బోటు బోల్తా పడింది. ముగ్గురు క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఇద్దరు గల్లంతయ్యారు.

## అత్తను హతమార్చిన అల్లుడు





**యదార్థవాది, విశాఖపట్నం, 21 నవంబరు :** విశాఖ పెందుర్తి లో దారుణం జరిగింది. ఆవేశంలో అత్తను అల్లుడు చంపాడు. చిన్న ముషిడివాడ గణేష్ నగర్ ప్రాంతంలో ఘటన జరిగింది. మృతులు దొగ్గ లక్ష్మి (57). అల్లుడు కే. సన్యాసి నాయుడు. మృతురాలికి సొంత అల్లుడే కాక తమ్ముడు కూడా. మృతురాలు దొగ్గ లక్ష్మికి ముగ్గురు కుమార్తెలు వున్నారు. ఒక కుమార్తెను సన్యాసినాయుడు పెళ్లి చేసుకున్నాడు. గత కొంత కాలం నుండి తన భార్య అత్తవారి ఇంటి దగ్గర ఉండి పోవడంతో తరచుగా అత్తతో తరచు ఘర్షణ పడేవాడని స్థానికులు అంటున్నారు. మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో అత్త ఇంటికి వచ్చి అత్తతో గొడవ దిగాడు. ఘర్షణలో మృతురాలు దొగ్గ లక్ష్మి క్రింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయంతో మృతి చెందింది.

## కాంగ్రెస్‌లో చేరిన గీత కార్మికులు

### ఆహ్వానించిన శ్రీధర్ బాబు

**యదార్థవాది, కమాన్‌పూర్, 21 నవంబరు :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని పలువురు గీత కార్మికులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో మల్యాల నారాయణ రంగు శ్రీనివాస్ గర్రెపల్లి కొమురయ్య బత్తిని శ్రీనివాస్ మద్ది శ్రీనివాస్ వేగులపు గట్టయ్య పొన్నం భూమయ్య తాళ్ల వెంకటస్వామి బొంగోని తిరుపతి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా శ్రీధర్ బాబు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు సయ్యద్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు సయీద్ అన్వర్ రంగు సత్యనారాయణ గౌడ్ నగునూరి నరసయ్య లల్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణని కేసీఆర్ అప్పుల పాలు చేశారు

(మొదటి పేజీ తరువాయి భాగం)

"ఎన్నికల ప్రచారంలో నా మొదటి సమావేశం ఇది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎడ్యుకేటెడ్, ప్రొఫెషనల్స్‌తో పాటు అన్ని సెక్షన్స్ ఉంటాయి. తెలంగాణలో ఈ ఎలక్షన్స్ చాలా ముఖ్యమైనవి. ఈ ఎలక్షన్స్ ప్రాముఖ్యత ప్రజలకు తెలపాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయటంలో కేసీఆర్ సర్కార్ విఫలమైంది. కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం. బీసీ నేతను ముఖ్యమంత్రి చేసి తీరుతాం. ఎస్సీ వర్గీకరణపై ప్రధానమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం. నీళ్లు, నిధులు, నియామకాల.. తెలంగాణ ఆకాంక్ష నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు. హైదరాబాద్ లాంటి సిటీని.. నైపుణ్యం ఉన్న యువతను ఉపయోగించుకోవ టంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్ర చేసిన అప్పులు రాబోయే తరాలకు భారంగా మారుతోంది. దళిత ముఖ్యమంత్రి సంగతి దేవుడెరుగు. డిప్యూటీ సీఎం రాజయ్యను ఆరు నెలలకే తొలగించారు. అక్షరాస్యతలో నేషనల్ యావరేజ్ కంటే తెలంగాణ వెనుకబడింది. కేసీఆర్ ఎన్మికల హామీ 3,116/- నిరుద్యోగ భృతి ఎక్కడ? కేసీఆర్ హయాంలో 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని బూతులు తిట్టే ప్రభుత్వం తెలంగాణకు అవసరమా? జనవరి 22వ తేదీన అయోధ్య రామమందిరం ప్రారంభిస్తాం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

### పెట్రోల్ మీద కేసీఆర్ ప్రభుత్వం వ్యాట్ వేసింది

"2014లో ఆంధ్ర తెలంగాణ విభజన జరిగినప్పుడు తెలంగాణ దగ్గర ఎక్కువ డబ్బు ఉండేది. హైదరాబాద్ డెవలప్‌మెంట్ అయి రెవెన్యూ సెంటర్‌గా మారింది. రెవెన్యూ జనరేట్ చేసే ప్రాంతం తెలంగాణలో హైదరాబాద్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉంది. కానీ అలాంటి తెలంగాణను రెవెన్యూని డెఫిసిట్ చేసిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుంది. కేంద్ర ప్రభుత్వం పాలసీ వల్ల మంచి కంపెనీలు హైదరాబాద్‌కి వస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ చేయడానికి సత్తా లేకుండా పోయింది. కుటుంబ పాలనా పార్టీ, సరిగ్గా డబ్బు యూస్ చేయలేని పార్టీ మనకు కావాలా..? జూబ్లీహిల్స్‌లో హయ్యర్ పూర్ సెక్షన్ ఉంది. మన ఫ్యూచర్ అప్పుల పాలు అవుతుంది. కోవిడ్ లాంటి టైం లో బారో చేసి ఫైనాన్స్‌ని, ఫ్యూచర్‌కి బర్డెన్ పడకుండా కేంద్ర ప్రభుత్వం నడిపింది. ఒక్క ప్రాజెక్ట్‌ని బీఆర్ఎస్ ప్రభుత్వం సరిగ్గా పూర్తి చేయలేదు. కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను మరిచారు. దళిత సీఎం ఎటు పోయింది. జూబ్లీహిల్స్‌లో యంగ్ కాండిడేట్ ఉన్నాడు సపోర్ట్ చేయండి. డెవలప్‌మెంట్ చేసే పార్టీ కావాలి. ప్రజలకు పనికొచ్చే పనులను కేసీఆర్ చేయట్లేదు. పెట్రోల్ మీద కేసీఆర్ ప్రభుత్వం వ్యాట్ వేసింది. వ్యాట్‌ని కేంద్ర ప్రభుత్వం వేయలేదు. పార్టీ పేరులో తెలంగాణ తీసేసిన కేసీఆర్.. నేడు తెలంగాణ గురించి అన్ని మాట్లాడుతున్నారు" అని నిర్మలా సీతారామన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పుష్ప 2 జాతర గెటప్..



దేవి లీక్స్ ఇప్పటికే కొన్ని లీక్స్ ద్వారా సినిమా హై రేంజ్ లో ఉండబోతోంది అని నేషనల్ అవార్డ్ వచ్చిన తర్వాత ప్రతి సీన్ పర్ఫెక్ట్ గా వచ్చేలా సుమారు మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 1 ద్వారా ఏ స్థాయిలో గుర్తింపు అందుకున్నాడో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బెస్ట్ యాక్టర్ గా జాతీయ అవార్డు కూడా రావడంతో ఇప్పుడు రాబోయే సెకండ్ పార్ట్ పై అంతకుమించి అనేలా అంచనాలు పెరిగిపోయాయి. సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్లో రూపొందుతున్న ఈ సినిమాను వెండితెరపై ఎప్పుడు చూస్తామా అని అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా మేకింగ్ విషయంలో సుకుమార్ తీసుకున్న జాగ్రత్తలు అన్ని ఇన్ని కాదు అని తెలుస్తుంది. ఇప్పటికే కొన్ని లీక్స్ ద్వారా సినిమా హై రేంజ్ లో ఉండబోతోంది అని నేషనల్ అవార్డ్ వచ్చిన తర్వాత ప్రతి సీన్ పర్ఫెక్ట్ గా వచ్చేలా సుమారు మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఒక విధంగా జాతీయ అవార్డు రావడంతో పుష్ప యూనిట్ పై మరింత బాధ్యత పెరిగింది.

బెస్ట్ అవుట్ పుట్ వచ్చేది తెలుగులో వెయ్యి కోట్ల మార్కెట్ ను అందుకునేలా చేయాలని ఒక టార్గెట్ అయితే ఫిక్స్ చేసుకున్నట్లుగా తెలుస్తుంది. ఇక రీసెంట్గా దేవిశ్రీప్రసాద్ అందించిన మరొక లీక్ ద్వారానే సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోయాయి. గంగమ్మ తల్లి జాతర సీన్ ఈ సినిమాలో చాలా హైలైట్ గా ఉండబోతుంది అని ఆ సీన్లో గంగమ్మ తల్లి గెటప్ లో అల్లు అర్జున్ పెర్ఫార్మెన్స్ పుష్ప 2 కే హైలైట్.. అవుతుంది అని దేవిశ్రీప్రసాద్ క్లారిటీ ఇచ్చారు.

దీంతో ఒక్కసారిగా ఈ విషయం సోషల్ మీడియాలో కూడా మరింత వైరల్ గా మారిపోయింది. అల్లు అర్జున్ ఆ రేంజ్ లో కష్టపడ్డాడు అంటే దానికి తగ్గట్టుగా దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చే బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ఎలా ఉంటుందో ఆలోచించుకోవచ్చు. మొత్తానికి ఈ సినిమాతో సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేయాలి అని సుకుమారి దేవి అల్లు అర్జున్ కాంబినేషన్ కసిగా కనిపిస్తోంది. ఇప్పటికే రామోజీ ఫిలిం సిటీలో జాతర సీన్స్ కు సంబంధించిన కొన్ని సన్నివేశాలను పూర్తి చేశారు. ఇక షూటింగ్ ను వీలైనంత త్వరగా పూర్తిచేసిప్రమోషన్స్ స్టార్ట్ చేయాలని అనుకుంటున్నారు. ఇక పుష్ప 2 సినిమాను వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల చేయబోతున్న విషయం తెలిసిందే.

# టాటూ చూపిస్తూ కవ్విస్తున్న స్టార్ కిడ్



యూనివర్సిల్ స్టార్ కమల్ హాసన్ నట వారసురాలిగా తెరంగేట్రం చేసిన శృతి హాసన్ అతి తక్కువ సమయంలో తన తండ్రి నీడ నుంచి బయట పడింది. యూని వర్సిల్ స్టార్ కమల్ హాసన్ నట వారసురాలిగా తెరంగేట్రం చేసిన శృతి హాసన్ అతి తక్కువ సమయంలో తన తండ్రి నీడ నుంచి బయట పడింది. కెరీర్ ఆరంభం నుంచి కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు కోసం ప్రయత్నిస్తూనే వచ్చింది. సాధారణంగా సౌత్ స్టార్ కిడ్స్ ఒక జోనర్ లో ఉండి పోతారు. కానీ శృతి హాసన్ మాత్రం అలా లేకుండా పూర్తి స్వేచ్ఛగా సినిమాలు చేస్తూ వచ్చింది. మొదటి సినిమాలోనే బికినీ ధరించడం ద్వారా సంచలనం సృష్టించిన శృతి హాసన్ హిందీ, తమిళ, తెలుగు భాష ల సినిమాల్లో మరియు సిరీస్ ల్లో నటించడం ద్వారా పాన్ ఇండియా కమ్ ఆల్ రౌండర్ నటి అన్నట్లుగా పేరు దక్కించుకుంది. ఇక ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోల గురించి ఎంతగా చెప్పుకున్నా తక్కువే.

తాజాగా మరోసారి హాట్ ఫోటోలతో సోషల్ మీడియా ద్వారా సంచలనం సృష్టించింది. తన బ్యాక్ పై ఉన్న ట్యాటూ ను చూపిస్తూ ఇచ్చిన ఫోజ్ అందరి దృష్టిని ఆకర్షించింది. హీరోయిన్స్ సాధారణంగా ఇలాంటి హాట్ ప్లేస్ లో ఉన్న టాటూలను చూపించేందుకు ఆసక్తి చూపించరు. కానీ ఈ అమ్మడు మాత్రం తన టాటూను చూపిస్తూ కవ్విస్తోంది. ఇక ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే తాజాగా ప్రభాస్ తో కలిసి ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ సినిమాలో నటించింది. అంతే కాకుండా హిందీతో పాటు ఇతర భాషల్లో కూడా ఈ అమ్మడు సినిమాలు చేస్తోంది. సినిమాలు మాత్రమే కాకుండా వచ్చిన ఏ ఒక్క ఆఫర్ ని కాదు అనకుండా వెబ్ సిరీస్ లను కూడా ఈమె చేస్తోంది. ఐటం సాంగ్స్ లో కూడా చేసేందుకు ఈ స్టార్ కిడ్ రెడీగా ఉందట.

# నీళ్లలో తెలుగమ్మాయ్ పవిట జారిందేమిటో!



నందిని చాలా సింపుల్ గా జరీ అంచు తెల్ల కోక ధరించింది. చీరలో మత్తెక్కించే అందాలను ఎలివేట్ చేస్తూ అలా ఈత కొలనులోకి దిగింది. తనదైన అందం కిల్లర్ లుక్ తో వేడి పెంచుతోంది తెలుగమ్మాయ్ నందినిరాయ్. బిగ్ బాస్ బ్యూటీగా సుపరిచితురాలైన నందిని రాయ్ నిరంతర ఫోటోషూట్లు అంతర్జాలంలో ఇప్పటికే వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు నందిని రాయ్ పూల్ సైడ్ ట్రీట్ యూత్ కి కిక్కిస్తోంది. నందిని చాలా సింపుల్ గా జరీ అంచు తెల్ల కోక ధరించింది. చీరలో మత్తెక్కించే అందాలను ఎలివేట్ చేస్తూ అలా ఈత కొలనులోకి దిగింది. కొలనులోంచి నందిని రాయ్ చురుకైన చూపులు కుర్రకారు గుండెల్లో హీట్ పెంచుతున్నాయి. సింపుల్ లుక్ లో టూహాట్ గా కనిపిస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ఈ లేటెస్ట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. అలా నీళ్లలో జారిన తెలుగమ్మాయి పవిట ట్రెండీ టాపిక్ గా మారింది. 2011లోనే ఫిల్మీ కెరీర్ ని ప్రారంభించిన నందిని రాయ్ ఈ పదేళ్లలో డజను సినిమాల్లో నటించింది. కానీ తన స్థాయిని పెంచుకోవడంలో తడబడింది. ఇటీవల ఈ బ్యూటీ 'ఇన్ ది నేమ్ ఆఫ్ గాడ్' అనే వెబ్ సిరీస్ లో నటించగా అది ఆహాలో అందుబాటులో ఉంది. క్రైమ్ థ్రిల్లర్ జానర్ లో విభిన్నమైన కథాంశం ఉన్న ఈ సిరీస్ లో నందిని రాయ్ నటన ఆకట్టుకుంది. విద్యాసాగర్ ముత్తుకుమార్ ఈ సిరీస్ కు దర్శకత్వం వహించారు. మిస్ ఆంధ్రా నందిని రాయ్ ప్రస్తుతం నటిగా ఎదిగేందుకు చేయని ప్రయత్నం లేదు. అందులో భాగంగానే సోషల్ మీడియాల్లో ఫాలోయింగ్ ని పెంచుకునే ప్రయత్నంలో ఉంది. దళపతి వారిసులో ఓ పాత్రలో నటించిన ఈ బ్యూటీ భాగ్ సాలే, సీఎస్ఐ సనాతన్ వంటి షోలలో నటించింది. పనిలో పనిగా నందిని రాయ్ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తుంటే, అవి వెబ్ లో దుమారం రేపుతున్నాయి. తెలుగమ్మాయి అన్ స్టాపబుల్ ప్రయత్నాలు చూశాక అయినా మన యువహీరోలు దర్శకనిర్మాతలు అవకాశాలిస్తారేమో చూడాలి.

# సినిమాలు తగ్గినా హీరోయిన్ రేంజ్ ఓరేంజ్ లో!



హీరోయిన్ గా..బిగ్ ఇంట కోడలిగా ఐశ్వర్యారాయ్ రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. నటిగా సినిమాలు తగ్గించినా మార్కెట్ లో డిమాండ్ మాత్రం పీక్స్ లోనే ఉంది. హీరోయిన్ గా..బిగ్ బీ ఇంట కోడలిగా ఐశ్వర్యారాయ్ రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. నటిగా సినిమాలు తగ్గించినా మార్కెట్ లో డిమాండ్ మాత్రం పీక్స్ లోనే ఉంది. కరీనాకపూర్..దీపికా పదుకొణె ..కత్రినా కైఫ్ లాంటి భామలు రేసులో దూసుకుపోతున్నా...ఐశ్వర్య ఆ రేంజ్ సినిమాలు చేయకపోయినా!
ప్రేక్షకాభిమానుల్లో ఎప్పటికీ సంథింగ్ స్పెషల్ అని వివిధ వేదికలపై చాటి చెబుతున్నారు. అంతర్జాతీయ వేదికలపై ఎంత మంది భామలు మెరిసినా?..ఐశ్వర్యారాయ్ డిజైనర్ దుస్తుల్లో కనిపించిం దంటే ఆ ఉత్సాహమే వేరు. ఆ వేడుకకే వన్నె తీసుకొచ్చే అందం ఆమె సొంతం. అందుకే బ్రాండింగ్స్ విషయంలో ఐశ్వర్యారాయ్ డిమాండ్ అంతకంతకు పెరుగుతుందే? తప్ప తగ్గిన సందర్భం లేదు. కొన్ని రిపోర్టుల ప్రకారం ఐశ్వర్య నికర విలువ దాదాపు రూ. 776 కోట్లుగా అంచనా వేయబడింది.

దీంతో ఐశ్వర్యారాయ్ భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత సంపన్నరాలుగా నిలిచారు. పాత్ర ని బట్టి ఐశ్వర్యారాయ్ పారితోషికం తీసుకుంటారు. ఒక్కో సినిమాకి 10-12 కోట్లు తీసుకుంటున్నట్లు సమాచారం. అలాగే బ్రాండ్ ఎండార్స్మెంట్ల కోసం ఒక రోజు అసైన్మెంట్ కోసం రూ. 6-7 కోట్లు తీసుకుంటున్నారుట. ఇక ఐశ్వర్య కొన్ని అగ్ర భారతీయ -బహుళజాతి బ్రాండ్ ల్ని సైతం ప్రమోట్ చేసి ఏటా బాగానే ఆర్జిస్తున్నారు. పాజిబుల్ అనే పోషకాహార ఆధారిత హెల్త్కేర్ కంపెనీలో రూ. 5 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టారు. అలాగే బెంగళూరులోని పర్యావరణ స్టార్టప్ అంబీలో కోట్ల రూపాయల పెట్టుబడితో భాగస్వామిగా ఉన్నారు. మామ గారు సొంత కంపెనీ అయిన ఏబీ సీఎల్ కార్యచరణ-పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు ఆమె చూసుకుంటున్నారు. విజ్క్రాఫ్ట్ ఇంటర్నేషనల్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఒప్పందం చేసుకుని భాగస్వామిగా మారారు. ఇలా రకరకాల వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతూ ఏటా ఆదాయం అంతకంతకు రెట్టింపు చేసుకుంటున్నారు. ఐశ్వర్యా రాయ్ సినిమాల్ని మంచిని ఆదాయం వ్యాపారంలో చూస్తున్నారు.

Prime Time Digital Telugu Daily News Published By MOHD MAHABOOB ALI On Behalf of Faisal Broadcasting India Telivision Network Pvt Ltd. Director, Editor & Publisher MOHD MAHABOOB ALI. Published From #1-3-183/40/46/29 P&T Colony, Musheerabad, Hyderabad -20 Telangana State, Email: newsfallow@gmail.com